

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

గురువారం 27-08-2026 పేజీలు : 16


## నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు



3 పేజీలో...

# కవాడిపల్లిలో అక్రమ నిర్మాణాల దందా?

- అనుమతులు పూర్తికాకముందే భారీ నిర్మాణం
- పన్నులు, రుసుములు చెల్లించకుండానే పనులు?
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
- పన్నుల వసూళ్లలోనూ నిర్లక్ష్యమా?
- రూ.2 కోట్ల పైగా ప్రభుత్వ ఆదాయానికి గండి?
- సమగ్ర విచారణకు గ్రామస్తుల డిమాండ్



రంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర ) : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని కవాడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా భారీ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కవాడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఓ భారీ నిర్మాణం అనుమతులకు సంబంధించిన ప్రక్రియ పూర్తికాకముందే దాదాపు నిర్మాణం పూర్తి కావస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. హెచ్ఎండీఏలో ప్రాథమికంగా దరఖాస్తు చేసినట్లు సమాచారం ఉన్నప్పటికీ, సంబంధిత రుసుములు, పన్నులు చెల్లించకుండానే నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

10 పేజీలో...



**జూబ్లీహిల్స్ JRC కన్వెన్షన్ లో మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి మాతృమూర్తి శేషమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసు శేషమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం**

శేషమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, రాజేష్ రెడ్డి, నాగరాజు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, తదితరులు.

# మరుగుతున్న మహాసముద్రం

## – ఎల్ నినోతో పొంచి ఉన్న పెను ముప్పు !



- పసిఫిక్ ఉపరితల ఉష్ణోగ్రత సాధారణం కంటే 3.6 డిగ్రీలు అదనం..
- 1877 రికార్డు బ్రేక్...
- భారత్ లో కరువు మేఘాలు
- ఆశలన్నీ ఎంజెఓ పైనే...

15 పేజీలో...

# అర్హులైన వారికి పెన్షన్ దరఖాస్తుల ఆహ్వానం

- ఏడు కేటగిరీలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం
- ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరణ.. అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి... డిప్యూటీ కమిషనర్ వెంకట్ రాములు



గాజులరామారం, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ పరిధిలో అర్హత కలిగిన వారికి పెన్షన్ పొందేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గాజుల రామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్ రాములు తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు ఈ పథకానికి అర్హులైతే 2026 ఆగస్టు 31లోగా సమీపంలోని మీ సేవా కేంద్రం లేదా గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# నిత్యవసర సరుకులు అందజేత



దండేపల్లి 26(సూర్య) దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో, ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు తో సహా సర్వస్వం కోల్పోయిన శనిగారపు యశోదకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ గోపతి పుష్పలత బుధవారంబియ్యం, దుస్తులు నిత్యవర సరుకులు అందించి మానవత్వం చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ స్థులు పాల్గొన్నారు,

# నాచారంలో మంత్రి తుమ్మల ప్రత్యేక పూజలు

ఏన్కూరు, ఆగస్టు 26(విజన్ ఆంధ్ర): నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని చేరుకున్న మంత్రికి దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ ఆర్.సమత, ఆలయ ఈఓ. ఉదతనేని రామారావు పూర్ణకుంభంతో సాంప్రదాయ స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యుల మహాశీర్వచనంతో మంత్రి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని పట్టు వస్త్రములతో సన్మానించారు. అనంతరం మంత్రి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, నాయకులు మేడ ధర్మారావు, తంబళ్ల సామేలు, గుగులోతు శోభన్, తోట రాధాకృష్ణ, నిమ్మల నాగేశ్వరరావు, పంతగాని నరేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతి, సహనం, మానవతా విలువలకు మిలాద్ ఉన్ నబీ ప్రతీక

- ప్రవక్త మహమ్మద్ (స) బోధించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలి
- జగద్గిరిగుట్టలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఘనంగా ర్యాలీ.. ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



జగద్గిరిగుట్ట, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): శాంతి, సహనం, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ వంటి ఉన్నత విలువలను చాటిచెప్పేదే మిలాద్ ఉన్ నబీ పండుగ అని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్‌నగర్‌లో మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన భారీ ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ (స) ప్రపంచానికి అందించిన శాంతి, సహనం, ప్రేమ, కరుణ, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ వంటి సందేశాలు సమాజానికి ఆదర్శనీయమని అన్నారు. మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవంతో సమాజంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. "ప్రేమ.. శాంతి.. కరుణ.. ప్రవక్త మహమ్మద్ (స) చూపిన మానవతా మార్గం" అనే సందేశంతో ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని మిలాద్ ఉన్ నబీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. ఆజం, సీనియర్ నాయకులు సయ్యద్ సాజిద్, పాషా, ఖయ్యుమ్, మహమ్మద్ మెహమూద్, మహమ్మద్ అన్వర్, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సోహెల్, ఎస్‌కే. జావీద్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ అక్బర్, సయ్యద్ జలీల్, సురేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నాభావు సాటే 106 జయంతి వేడుకలు



ముధోల్:26ఆగస్టు:విజన్ ఆంధ్ర : ముధోల్ :మండలంలోని చించాల గ్రామంలో ప్రముఖ అన్నా భావు సాటే 106 జయంతి వేడుకలను ఘనంగా బుధ వారం జరుపుకున్నారు.సర్పంచ్ సర్వేశ్,ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ లు అన్నా భావు సాటే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అణగారిన వర్గా లకోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నా భావు సాటే అని కొనియాడారు. స మాజం కోసం ఆయన చేసిన మంచి పనులను గుర్తు చేశారు. దీంతో ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సాధించాలని అన్నారు. తల్లిదండ్రులతో గౌరవంగా మర్యాదగా మెలగాలన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, యువకులు ,ఏబీవీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మథర్ థెరిసా గారి జయంతి...



సేవ చేయండి, చిన్న పనులైన గొప్ప ప్రేమతో చేయండి...

పేదలలో, నిరుపేదలలో, బాధితులలో దేవున్ని చూసి వారి సేవలో జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయురాలు మదర్ థెరీస్సా గారి జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం స్థానిక బేతేలు ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్ గారు హాజరై, మథర్ థెరిసా గారి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగామడికొండ సంపత్ కుమార్ గారు మాట్లాడుతూ, మానవసేవే మాధవ సేవ అని నమ్మి, తన జీవితాన్ని మొత్తం సేవకే అంకితం చేసిన మాతృమూర్తి అని, భారతరత్న, నోబెల్ శాంతి బహుమతి గ్రహీతగా, మానవత సేవకు, దయకు, నిలువెత్తు రూపమైన మదర్ థెరిస్సా గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేతేలు ఆశ్రమం విద్యార్థినులు, టీచర్ గీత మేడం, మడికొండ యువన్ శ్రీ రాజా (గా=) తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబీ సందర్భంగా రక్తదాన శిబిరం



- మహబూబ్‌నగర్‌లో రక్తదాన శిబిరానికి హాజరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

మహబూబ్ నగర్ : మిలాద్-ఉన్-నబీ సందర్భంగా 'టీమ్ సోషల్ వర్కర్స్' మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి అదనపు కలెక్టర్ (రాదీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదాన శిబిరాన్ని నిర్వహించినందుకు, సమాజ సేవలో అంకితభావంతో కృషి చేస్తున్నందుకు 'టీమ్ సోషల్ వర్కర్స్' సభ్యులను, స్వచ్ఛంద కార్యకర్తలను అభినందించారు. స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, రక్తదానం అనేది విలువైన ప్రాణాలను కాపాడగలిగే ఒక గొప్ప కార్యమని ఆయన పేర్కొన్నారు. రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, క్రమం తప్పకుండా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు. రక్తదాతల విలువైన సహకారాన్ని అభినందించడంతో పాటు, ప్రజలలో రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న నిర్వాహకుల కృషిని కూడా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో 'టీమ్ సోషల్ వర్కర్స్' సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, రక్తదాతలు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్‌గా బద్దం పురుషోత్తం రెడ్డి



బోథ్. ఆగస్టు 26. (విజన్ ఆంధ్ర) : యువతకు సాధికారత అనే లక్ష్యంతో పనిచేస్తున్న విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ గా బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామానికి చెందిన బద్దం పురుషోత్తం రెడ్డి ని, ఆదిలాబాద్ జిల్లా కో- కన్వీనర్ గా బోథ్ మండలంలోని కౌట బి గ్రామానికి చెందిన గొడిసెల రమణ గౌడ్ లను నియమిస్తూ విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్. పి. మురళి మనోహర్ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా బద్దం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అనేది భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన చారిటబుల్ ట్రస్ట్ అని, వికసిత్ భారత్ కోసం యువతకు సాధికారత అనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో భాగస్వాములై యువతను సాధికారత వైపు నడిపించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంస్థ బలోపేతంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యా, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ వికాసం పై కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో త్వరలో హైదారాబాద్ లో జరగనున్న జాతీయ సమావేశాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యతలు అప్పగించిన సంస్థ అడ్వైసర్, కన్వీనర్ డాక్టర్ పి. మురళి మనోహర్, వ్యవస్థాపకులు డాక్టర్ విశ్వనాథ్, ప్రొఫెసర్ గణేష్, రాజేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## జిఓ 97 ను వెంటనే ఉపసంహరించుకోవలి- పసుల నరసింహ యాదవ్



విజన్ ఆంధ్ర కేశంపేట 27 పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జీవన్ 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని షాద్నగర్ నియోజకవర్గం ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నర్సింహా యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు భవిష్యత్తును గాలికి వదిలేసినట్లు ఉపసంహరిస్తుందని ఆయన విమర్శించారు పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని జీవితంలో ఉపసంహరించాలి పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పసూలా నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు.

## కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పిప్పళ్ళ శ్రీనాథ్ కు ఘన సన్మానం

విజన్ ఆంధ్ర కేశంపేట 27 కేశంపేట మండల కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ ఎన్నం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కేశంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన పిప్పళ్ళ శ్రీనాథ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ ను శాలువాతో సత్కరించి పూలమాల వేసి అభినందించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి యువతను కలుపుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# మతసామరస్యానికి మిలాద్ సందేశం

-శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలి

-మిలాద్ వేడుకల్లో కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రోడా మేస్త్రి నగర్ డివిజన్‌లో మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తూ మతసామరస్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలు మరింత బలపడినప్పుడే అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రజల్లో ప్రేమ, సోదరభావం, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందించేందుకు స్ఫూర్తినిస్తుందని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగలను జరుపుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని అన్నారు. ఈ వేడుకల్లో మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం మైనార్టీ మతపెద్దలు, స్థానిక నాయకులు జహంగీర్, సలీం, రషీద్, షాకీర్ తదితరులతో పాటు పలువురు ముస్లిం యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మిలాద్-ఉన్-నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, సోదరభావ వాతావరణంలో కొనసాగాయి.

# నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

**కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి**

**గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి.**

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



నిజామాబాద్ ఆగస్టు26:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ పట్టణంలో బుధవారంమిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగగా, అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరు ఆచరించాలని పిలుపునిచ్చారు.

మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం: షబ్బీర్ అలీ.

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు.కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పెద్ద ఎత్తున ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడాచైర్మన్ కేశ వేణు , శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ , జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, ఆసిఫ్, వహీద్, మిలాద్ కమిటీ అధ్యక్షులు షు?యైబ్ రజా, మహమ్మద్ అబ్బు రజా, రషీద్ రాజా, ముజాహిద్ ఖాన్, పాప ఖాన్, జావీద్ ఖాన్, కయ్యుమ్, షబ్బీర్ రాజ్జాక్, జఫర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, సమీ, రియాజుదిన్, సర్వర్, అఫ్రోజ్ ఖాన్, సాదిక్ సోహైల్, షైక్ మహబూబ్, పర్వేజ్, ఈసా,మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# పేదింటి కళ కాంగ్రెస్ తోనే సాధ్యం



ముధోల్:26ఆగస్టు:విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదింటి కళ సాధ్యమవుతుందని అష్ట సర్పంచ్ రావుల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని సంగీత - బాబన్న, సుజాత-నరేష్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు గృహప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. లబ్ధిదారు లను శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ రావుల గంగా రెడ్డి,ఇందిరమ్మ కమిటి సభ్యులు ఎస్.కె నజీమ్, పల్లె నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లిలో ఘనంగా మీలాద్-ఉన్-నబీ వేడుకలు

**- ముస్లిం సోదరుల భారీ ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

బెల్లంపల్లి ఆగస్ట్ 26 విజన్ ఆంధ్ర : పవిత్ర మీలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి పట్టణంలో ముస్లిం సోదరులు బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన భారీ ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని ముస్లిం మత సోదరులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య ముస్లిం మత పెద్దలకు, ముస్లిం సోదరులకు మీలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలో కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐకమత్యంతో, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. హిందూ ముస్లిం భాయ్‌భాయ్ అనే స్ఫూర్తిని కొనసాగిస్తూ పరస్పర గౌరవం, మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. మీలాద్-ఉన్-నబీ సందర్భంగా నిర్వహించిన ఊరేగింపులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసిన నాథరి స్వామి

బెల్లంపల్లి ఆగస్ట్ 26 విజన్ ఆంధ్ర : మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి గురుకుల హాస్టల్ విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. టీపీసీసీ రాష్ట్ర ప్రచార కన్వీనర్ నాథరి స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా నాథరి స్వామి మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాన్ని చేపట్టిన తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షుడు ఉస్మాన్‌ను అభినందించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు మానవతా విలువలు, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాజ్ బాబా సేవా సమితి సభ్యులు, గురుకుల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెర్రబెల్లి

మంచిర్యాల టౌన్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఈరోజు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ శ్రేణులతో కలిసి సందర్శించి శిథిలావస్థ స్థితిలో ఉన్న వివిధ వార్డులను పరిశీలించి ఆసుప్రతిలో అందిస్తున్న సదుపాయాల గురించి పేషెంట్స్ ని అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఏ వైపున స్లాబ్ కూలి ప్రమాదం జరుగుతుందో అనే భయంతో రోగులు, వైద్యులు మరియు సిబ్బంది ఉన్నారని రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. ఆసుపత్రికి మరమత్తులు చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అంతేకాక ఆసుపత్రిలోని ప్రతి వార్డులో స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్న కనీసం మరమత్తులు కూడా చేయలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ వార్డులో స్లాబ్ కు మెష్ కట్టి వైద్యం కల్పించడం మరి దారుణంగా ఉందని అన్నారు. అదే విధంగా సరిపడా వైద్యులు, సిబ్బంది లేక ఇక్కడ శస్త్ర చికిత్సలు చేయలేని పరిస్థితి ఏర్పడి పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే



స్పందించి కాలేజ్ రోడ్ లో నిర్మాణం పూర్తి చేస్తున్న భవనంలోని ఆసుప్రతికి త్వరగా మార్చి అన్ని రకాల వైద్య సదుపాయాలు మరియు మౌలిక వసతులు ప్రజలకు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.

# 12వ వేతన ఒప్పందం అమలు చేయాలి

## కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాలి

బెల్లంపల్లి ఆగస్ట్ 26 విజన్ ఆంధ్ర : సింగరేణి కార్మికులకు 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. 25 శాతం తాత్కాలిక ఆర్థిక ఉపశమనంతో సరిపెట్టకుండా పూర్తిస్థాయి వేతన ఒప్పందం కోసం అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 11వ వేతన ఒప్పందం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో 12వ వేతన ఒప్పందం 2026 జూలై 1 నుంచి అమల్లోకి రావాల్సి ఉందన్నారు. అయితే ఒప్పందం అమలులో జాప్యం జరుగుతుండటంతో కార్మికుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. వేతనాలు, అలవెన్సులు, ఇతర సేవా ప్రయోజనాలపై సమగ్ర చర్చలు జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. తాత్కాలిక ఆర్థిక ఉపశమనం శాశ్వత వేతన ఒప్పందానికి ప్రత్యామ్నాయం కాదన్నారు. 25 శాతం ఉపశమనం ఇవ్వాలనుకుంటే 12వ వేతన ఒప్పందానికి అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 11వ వేతన ఒప్పందంలో నిర్ణయించిన కొన్ని అంశాలు ఇప్పటికీ అమలు కాలేదని, వాటిని కూడా వెంటనే అమలు చేయాలని కోరారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




చొరవ తీసుకుని 12వ వేతన ఒప్పందం అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం అన్ని సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని, అవసరమైతే సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో టి. మణిరామ్ సింగ్, ఎం. పోచమల్లు, అంబాల మహేందర్, గజ్జె దుర్గయ్య, ఆర్. రాజ్‌కుమార్, గోగర్ శంకర్, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యబట్ట స్కూల్ పై విద్యా శాఖ అధికారులు ఏం చర్యలు తీసు కుంటారు?

- ఆర్య బట్ట స్కూల్ లోపలి కి ఎలుకల మందు ఎలా వెళ్ళింది
- ఎరెంట్స్ వస్తేనే లోపలి కి వెళ్ళ నివ్వరు
- లక్షలు ఖర్చు పెట్టి న తల్లి తండ్రుల కు బరోసా ఉందా
- పరిహారం చెల్లింపుల తోనే చర్యలు శూన్యం.
- సి సి కెమెరాల పర్యవేక్షణ లో ఆర్యభట్ట
- ఓటు బాక్స్ లు పదిలం గా ఉండే ఆర్యభట్ట లో పిల్లల ప్రాణాల కు బరోసా లేదా

తొర్రూరు ఆగస్టు 26(విజన్ ఆంధ్ర) : శనివారం ఆర్యభట్ట స్కూల్లో జరిగిన హిమాన్స్ ఆత్మహత్యాయత్నానికి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై .మహేందర్ రెడ్డి తెలిపారు. హిమాన్స్ లాగా మరియొక సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు,అనేకోణంలో,ఇప్పటివరకు మండల విద్యాశాఖ అధికారి గాని జిల్లా విద్యాశాఖ అధికారి గాని చర్యలు తీసు కోక పోవడం వలన, పిల్లల తల్లిదండ్రులకు భరోసా ఇవ్వలేకపోయారు.

హిమాన్స్ కుటుంబానికి ఆర్యభట్ట స్కూల్ యాజమాన్యం పరిహారం చెల్లించేటందుకు ఒప్పుకున్నట్లు సమాచారం?

ఆర్యభట్ట స్కూల్ విద్యార్థి హిమాన్స్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించే విధంగా పెద్దమనుషుల ఒప్పందం జరిగినట్లు తెలిసినది అది వాస్తవమో అవాస్తవమనేది అవసరంలేని ప్రశ్న. హిమాన్స్ ఇప్పటివరకు ఆరోగ్యంగా ఉన్నందుకు ఊపిరి పీల్చుకోవాల్సిన సమయం.

-స్కూల్ లోపటికి ఎలుకల ముందు ఎలా వెళ్ళినది ?

ఆర్యభట్ట స్కూల్ హాస్టల్ లోపలికి ఎలకల ముందు తెచ్చుకొని హిమాన్స్ తిన్నాడు అనే దానికంటే ముందు పాఠశాల లోపటికి పేరెంట్స్ ని లోపటికి వెళ్ళనీయరు. అలాంటి పరిస్థితిలో కుట్రపూరితమైన చర్య దాగి ఉన్నదా అనే కోణంలో పోలీసులు విద్యాశాఖ అధికారులు అందరికీ తెలిసే విధంగా చర్యలు తీసుకుంటే, బాగుండు అనేది తొర్రూర్ ఆర్యభట్ట స్కూల్ పిల్లల తల్లిదండ్రుల ఆవేదన. విద్యా శాఖ అధికారుల కంటే పోలీస్ ల చర్యలు నయం.రేపు విమాన్స్ కు జరిగిన పరిస్థితి మా పిల్లలకు జరుగుతే ఎలా అనే ఆలోచనలో పిల్లల తల్లి తండ్రులు చర్చించుకోవడం ఆ నిజానిజాలను బయటికి తీసే విధంగా చర్యలు ఉండాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏమైనా అవాంఛనీయ సంఘటన జరిగితే గాని చర్యలు తీసుకోరాలి ఆర్యభట్ట పాఠశాలలో లోగడ ఒక అబ్బాయికి ఉరివేసే సంఘటన జరిగిందని తల్లిదండ్రులు ఆరోపణలు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు స్థితిలో ఉన్న విద్యాశాఖ అధికారులు. నేడు హిమాన్స్ అనే తొమ్మిదవ తరగతి విద్యార్థి పాఠశాలలో ఎలుకల మందు తాగిన ఆ విషయం బయటకు తెలిసిన ఎలాంటి చర్యలు పాఠశాలపై తీసుకోకపోవడం వలన జిల్లా శాఖ అధికారులు మండల శాఖ అధికారులు ఆర్యభట్ట స్కూల్ ను కాపాడేందుకు కంకణం కట్టుకున్నట్లు ఉన్నదని స్పష్టము గా. తెలుస్తుంది. ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే కానీ చర్యలు తీసుకోలేని పరిస్థితిలో విద్యాశాఖ ఉన్నదని తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో పిల్లల తల్లిదండ్రులు వెనుక అడుగు వేసి వేరే పాఠశాలలకు పంపిద్దాం అనుకున్న విద్యా సంవత్సరం పిల్లలకు ఇబ్బందులు అవుతాయని ఆలోచిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకొని పిల్లల తల్లిదండ్రులకు భరోసాయి ఇవ్వాలని కోరుతున్నారు.



# 20 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎన్నిక

**-ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లాధ్యక్షులు రాంగారి గణేష్**

మర్కుక్ ఆగస్టు 26,(విజన్ ఆంధ్ర) : గజ్వేల్ లో ఫుట్బాల్ బాలికల జట్టు ఎంపిక పోటీలు బుధవారం సందడిగా జరిగాయి.స్థానిక మినీ స్టేడియంలో నిర్వహించిన ఫుట్బాల్ పోటీలకు సిద్దిపేట జిల్లా వివిధ ప్రాంతాల నుంచి 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.వారిలో ఉత్తమ ప్రతిభ చూపిన 20 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.వీరు సెప్టెంబరు 4 నుంచి నిజామాబాద్ నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి సంతోష్,ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాంగారి గణేశ్,గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ అధ్యక్షులు జంగం రమేష్,జిల్లా చందు,శేఖర్ లు పర్యవేక్షించారు.వారితో పాటు శిక్షకుడు రాంగారి నర్సింలు,ఎంపిక కమిటీ సభ్యులు చక్రపాణి,ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# బుచ్చయ్యపల్లిలో పశు పోషణపై అవగాహన సదస్సు

బెల్లంపల్లి ఆగస్టు 26 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామపంచాయతీలో ఆత్మ ఆధ్వర్యంలో పశుపోషణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపల్లి సర్పంచ్, మండల ఫోరం అధ్యక్షుడు జాడి మహేశ్వర్, వెటర్నరీ డాక్టర్ పావని, వీఏఓ రూప, హెచ్ఏ రమణ, ప్రశాంత్‌తో పాటు పశువులు, మేకలు, గొర్రెలను పెంచుతున్న రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువులు, మేకలు, గొర్రెలకు ఉదయం, సాయంత్రం తగిన సమయంలో సరైన మోతాదులో ఎండు గడ్డి, పచ్చి గడ్డి, ఇతర పోషకాహారం అందించాలని సూచించారు. పశువులకు వ్యాధులు సోకినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే పశువైద్యులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం రైతులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్యం, పశుపోషణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

# తెలంగాణ ఉద్యోగుల హక్కుల సాధనకు రేపటి (27న) మహాధర్నాకు

**- వేలాదిగా తరలిరండి**

**- మేరుగు ప్రసన్న TSUTF జిల్లా కార్యదర్శి**



హనుమకొండ జిల్లా పరకాల: తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, చూపిన ఐక్యత, త్యాగం, తెగువే ఉద్యమానికి ఊపిరిగా నిలిచాయి. రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా మన న్యాయమైన హక్కులు, సమస్యలు ఇంకా పరిష్కారం కాక పోవడం తీవ్ర ఆవేదనకు కలిగిస్తోంది. ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా, ప్రభుత్వంలో చర్చలు జరిపినా సమస్యలను పదే పదే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా పరిష్కారం కాలేదు.

మా ప్రధాన డిమాండ్లు (ఉద్యోగుల డిమాండ్స్)

1. పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలి
2. పెండింగ్ లో ఉన్న 6 డి.ఏ. లను వెంటనే విడుదల చేయాలి.
3. సి.పి.ఎస్. రద్దు చేసి ఓ.పి.ఎస్. పునరుద్దరించాలి.
4. పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి.
5. ఉద్యోగులను ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలి.
6. +.ూ. 317 తో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి.
7. ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

పై డిమాండ్ ల పరిష్కారం కోసం ఖూాజ గా మొదటి దశలో పాఠశాల స్థాయిలో నల్ల రిబ్బన్ లతో నిరసన తెలవడం జరిగింది. రెండవ దశలో భాగంగా తహసీల్దార్ లకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. నేడు మూడవ దశలో ు+జు జీూజ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహాధర్నా, అయినప్పిటికి ప్రభుత్వం దిగిరాకుంటే సెప్టెంబర్ 10 న చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని ఒక ప్రకటనలో ూఖుఖీ జిల్లా కార్యదర్శి మేరుగు ప్రసన్న పిలుపునిచ్చారు.

రేపటి జిల్లా మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ూఖుఖీ నాయకులు అజ్మీరా రాజారాం, బిక్షపతి, రజియా సుల్తానా, తదితరులు పిలుపునిచ్చారు.

# చల్లా పరామర్శ..



హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర :పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్ట్ ఓదెల శివ గారి తండ్రి బిక్షపతి గారు మృతిచెందిన విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిక్షపతి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా డాకూర్ అశోక్ గౌడ్




సదాశివపేట : విజన్ ఆంధ్ర : సదాశివపేటలోని టీజీ ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా డాకూర్ అశోక్ గౌడ్ ను తెలంగాణ ప్రభుత్వం నియామించడం జరిగింది.

ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ జూనియర్ అకౌంటెంట్ ఆఫీసర్గా 14 సంవత్సరాల నుండి సంగారెడ్డి, పటాన్చెరు, సదాశివపేటలో పదవి చేపట్టడం జరిగిందని, ప్రమోషన్ ద్వారా సొంత ఊరిలోనే అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా పనిచేయడం చాలా గర్వకారణం ఉందని తెలిపారు. విధులలో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా తన పదవి బాధ్యతలు చేపడతానన్నారు. మునిపల్లి, కొండాపూర్, సదాశివపేట టౌన్ మరియు రూరల్ లో పదవి గావించడం జరుగుతుందన్నారు

# మర్క్యాక్ మండల ఎమ్మార్పీస్,ఎంఎస్పి నూతన కమిటీ ఎన్నిక

**-మత దురహంకారం,కుల వివక్షత, సాంఘిక, అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతాం**

**-నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి శక్తివంతమైన ఉద్యమ సైన్యాన్ని తయారు చేద్దాం**

**-జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ**

**-ఎమ్మార్పిస్ సిద్ధిపేట జిల్లా కన్వీనర్ ముక్కపల్లి రాజు మాదిగ**



మర్కుక్ ఆగస్టు 26,(విజన్ ఆంధ్ర ) : సిద్దిపేట జిల్లా మర్క్యాక్ మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశాన్ని మండల ఇంచార్జ్ మొండి రమేష్ మాదిగ అధ్యక్షతన బుధవారం నాడు మండల కేంద్రంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ,సిద్దిపేట జిల్లా కన్వీనర్ ముక్కపల్లి రాజు మాదిగ,బుడిగే మహేష్ మాదిగ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మత దురహంకారం,కుల వివక్షత,సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని,ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తుందని అన్నారు.అనంతరం ఎమ్మార్పిస్, ఎంఎస్పి నూతన కమిటీలు ఏర్పాటు చేశారు.ఎమ్మార్పిస్ మర్క్యాక్ మండల కమిటీ అధ్యక్షులు గా ఎలకంటి రాజశేఖర్ మాదిగ,అధికార ప్రతినిధి బొమ్మని శ్యాంసుందర్ మాదిగ,ప్రధాన కార్యదర్శి లింగని శ్రీనివాస్ మాదిగ,ఉపాధ్యక్షులు మరేగల్లా శ్రీనివాస్ మాదిగ,కోశాధికారి లింగని వేణు మాదిగ ఎన్నికయ్యారు.ఎమ్మెస్పి మర్క్యాక్ మండల కమిటీ అధ్యక్షులు ఈసకంటి బాబు మాదిగ,అధికార ప్రతినిధి సందెల శామ్యూల్ మాదిగ,ప్రధాన కార్యదర్శి బొమ్మని శ్రీనివాస్ మాదిగ,ఉపాధ్యక్షులు బాల్పురం యాదగిరి మాదిగ,కోశాధికారి లింగని రామచంద్రం మాదిగ ఎన్నికయ్యారు.సెప్టెంబర్ 9న వరంగల్ లో జరిగే జాతీయ సదస్సుకు నూతన డివిజన్ కమిటీ బాధ్యులు తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలనీ జిల్లాధ్యక్షులు తెలిపారు.

# కుట్టు మిషన్ పథకానికి మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

**- ఏపీఎం లలిత కుమారి**

జన్నారం, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకానికి నిరుద్యోగ మ హిళలు దరఖాస్తు చేసుకోవాలని బుధవారం రోజు న జన్నారం ఏపీఎం లలిత కుమారి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మ కంగా నూతనంగా చేపట్టిన ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకానికి మండలంలోని నిరుద్యోగ మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు . తె లంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అమలు చేసే ఈ పథకానికి బీసీ వెనుకబడిన తరగతుల నిరుద్యోగ మహిళలై వుండి వయస్సు18 సంవత్స రాల నుండి 55 సంవత్సరాల లోపు వుండాలని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులధ్రువీకరణ పత్రం ఒ క సంవత్సరం కిందటి ఆదాయ ధ్రువీకరణ పత్రా లతో సెప్టెంబర్ 15వ తేదీ లోపు ఆన్లైన్ లో దరఖా స్తు చేసుకోవాలని సూచించారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి పేద కుటుంబాలకు అండగా ఉంటాం

**- మున్సిపల్ చైర్పర్సన్ సమతావెంకటరెడ్డి**

చేవెళ్ల, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అండగా నిలుస్తామని మున్సిపల్ చైర్పర్సన్ సమతావెంకటరెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ 16వ వార్డులో చాకలి అనంతయ్య కుమార్తె వివాహానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తమ బాధ్యత అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో సహకారం అందిస్తామని చెప్పారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, అవసరమైన సహాయం అందిస్తామన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం సేవలు అందిస్తామని చెప్పారు. మాట ఇచ్చిన ప్రతి అంశాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజఆగిరెడ్డి, మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి, రమణ రెడ్డి, కవ్వాడి రాజావర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గ్రామ పెద్దగొల్ల గడ్డం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు సమాజానికి ఆదర్శం

**- మిలాద్ - ఉన్ - నబీ పర్వదినం పండ్ల పంపిణీ చేసిన మైనార్టీ నాయకులు**



చేవెళ్ల, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): ప్రవక్త మహమ్మద్ 'సల్లల్లాహు అలైహి వసల్లం' మానవత్వం, ప్రేమ, కరుణ, సోదరభావాన్ని బోధించారని మైనార్టీ నాయకులు తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మైనార్టీల ఆధ్వర్యంలో మిలాద్ - ఉన్ - నబీ సందర్భంగా చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి, పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు, మదర్సా విద్యార్థులకు పండ్లు అందజేశారు. ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధనలు సమాజానికి ఆదర్శమని మైనార్టీలు అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, దాతృత్వం, సోదరభావంతో మెలగాలని సూచించారు. పేదలు, నిరుపేదలకు సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. మత సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కో. ఆప్షన్ మెంబర్ ఫరీన్ ఖదీర్ పాషా, ఇబ్రహీంపల్లి మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ మండల మైనార్టీ నాయకులు మహమ్మద్ జాహేద్, కో.ఆప్షన్ మెంబర్ చాంద్ పాషా, ఉర్దూ సియాసత్ రిపోర్టర్ సిరాజుద్దీన్, చోటు అబ్దుల్ ఘని, ఖలేద్, ఫైమీద్, నాహేద్, హాజీ, నజీమ్, అక్బర్, రఫీ, నవీద్, జమ్మూ, సలీం, ఖాజా పాషా, రెహమాన్, కాంగ్రెస్ ఫయాజ్, మసరత్, ఇస్మాయిల్, రియాజ్, రఫీక్, హమీద్ షరీఫ్, ఖాజా, మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

# మత్తు మాయలో పడొద్దు.. బంగారు భవిష్యత్తును కోల్పోవద్దు

- బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్
- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- 25 ఏళ్లలోపు వారిలో వినియోగం ఆందోళనకరం
- మత్తుతో మానసిక, శారీరక సమస్యలు తప్పవు
- నశా ముక్త్ భారత్ అభియాన్‌తో విస్తృత అవగాహన
- యువతకు అవగాహన కల్పించడమే లక్ష్యం
- మత్తుకు దూరంగా ఉంటామని నాయకులు, యువత ప్రతిజ్ఞ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 విజన్ ఆంధ్ర: మత్తు పదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగంలో 25 ఏళ్లలోపు యువత అధికంగా ఉండటం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే యువత మానసిక, శారీరక సమస్యలకు గురికావడంతోపాటు తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించేందుకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా రూపొందించిన ప్రచార పోస్టర్‌ను బుధవారం కుత్బుల్లాపూర్‌లోని తన నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని విద్య, ఉపాధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల మార్గాల్లో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు.

**మత్తు అలవాటు భవిష్యత్తుకు ముప్పు**

మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివేకానంద్ అన్నారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో రాజయోగిని బీకే. జ్యోతి బహన్‌జీ, ఎస్ఆర్.నగర్ ఇన్‌చార్జి బీకే. మంజుల, బీకే. నాందేవ్, బీకే. నరేందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# రోస్టర్ విధానాన్ని సవరించాలి

**ఆగస్టు 31న చలో సెక్రటేరియట్ విజయవంతం చేయాలి**

**హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో చలో సెక్రటేరియట్ పోస్టర్ ఆవిష్కరణ**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఆగస్టు 31న నిర్వహించనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరే కిషోర్ మాట్లాడుతూ మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, రోస్టర్ విధానాన్ని సమీక్షించి సవరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ఉద్దేశం అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడమేనని, అయితే ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాలలకు రావాల్సిన అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆరోపించారు. రోస్టర్‌లో 46వ స్థానం ఉండటం వల్ల ప్రతి ఉద్యోగ నియామకంలో మాలలకు అవకాశం రాని పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఒక



తరం విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాలు కోల్పోయే విధంగా రోస్టర్ విధానం ఉండకూడదని పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తున్నారని, దళితుల ఐక్యత కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. మాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నప్పటికీ నియామకాల సమయంలో రోస్టర్ విధానం కారణంగా సరైన అవకాశం దక్కకపోతే వారి కష్టం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగ నియామకంలో రోస్టర్ పాయింట్లను పారదర్శకంగా ప్రకటించాలని, ఏ వర్గానికి ఎన్ని ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయనే వివరాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. జనాభా నిష్పత్తి, రిజర్వేషన్ హక్కులు, రోస్టర్ అమలు తీరుపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేయాలని కోరారు. రోస్టర్ విధానంపై ప్రత్యేకంగా ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మాల ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమ ముఖ్య అతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల మాల ఉద్యోగులు, విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. గత ఏడాది నుంచి అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడి అంజయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆరె కిశోర్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి,జాల శ్రీనివాస్ హుస్నాబాద్ నియోజకవర్గం మీడియా సెల్ ఇంచార్జ్,బందెల హరీష్ దుండ్ర సుమన్, బత్తుల మల్లికార్జున్, సావుల చంద్రయ్య, బత్తుల రాజయ్య, వేరంగి సాయి పరమేష్, వెన్న కనుకయ్య,బత్తుల వీరస్వామి, కామాద్రి రాజశేఖర్,తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

**- సంక్షేమ సంఘాలు ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలి**

**- రామకృష్ణనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సూచన**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): కాలనీల సమగ్ర అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర అత్యంత కీలకమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పేర్కొన్నారు. 131-కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సంక్షేమ సంఘం సభ్యులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కాలనీలో మౌలిక వసతుల మెరుగుదలకు సహకరించాలని అన్నారు. ప్రజలు, సంక్షేమ సంఘాలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడిగా రమేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ వాహేద్, ప్రధాన కార్యదర్శిగా వెంకటస్వామి, కోశాధికారులుగా లలిత, రమేష్ బాధ్యతలు స్వీకరించారు. సభ్యులు నరసయ్య, సాగర్ రాములు, సాయిలుతో పాటు డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కిషోర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రాఖీతో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కు ఆత్మీయ అభినందనలు

**బ్రహ్మకుమారీస్ సమాజ్ సభ్యుల రాఖీ వేడుక**

**సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా రాఖీ పండుగ**

పేట్ బషీరాబాద్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): ఆత్మీయత, అనుబంధం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకొని షాపూర్‌నగర్ బ్రహ్మకుమారీస్ సమాజ్ సభ్యులు బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సమాజ్ సభ్యులు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా పరస్పరం ప్రేమాభిమానాలు, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజయోగిని బీకే.జ్యోతి బహన్, ఎస్ఆర్ నగర్ ఇన్‌చార్జి బీకే.మంజుల, బీకే.నాందేవ్, బీకే.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ..



కుకునూరుపల్లి, ఆగష్టు 26,విజన్ ఆంధ్ర : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందూరి ఐలయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎల్లాయిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. సర్పంచ్ సున్నం సుదర్శన్ తో కలిసి లబ్దిదారులు అయిన సావిత్రి వెంకటయ్య ఇంటికి ముగ్గు పోశారు. తదనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాసపాక జానీ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నరేష్, సున్నం బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతి

**- హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.**



చౌటకూరు, ఆగస్టు 26 విజన్ ఆంధ్ర: నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా ఉమ్మడి పుల్కల్, చౌటకూర్ మండలం నాయీ బ్రాహ్మణ యువజన సంఘం ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ప్రధానంగా సెలూన్లకు సంబంధించి విద్యుత్ బిల్లుల రాయితీ, వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర పెండింగ్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కులవృత్తిదారులను ఆదుకోవడానికి ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందించాలని నాయకులు కోరారు.వినతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ, నాయీ బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటకూరు మండల ఉపాధ్యక్షుడు మహేష్, పుల్కల్ మండల అధ్యక్షుడు హరీశ్ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, కోశాధికారి శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# మగనూర్ మండల బిజెవైయం అధ్యక్షులుగా బంగి అశోక్



మాగనూరు మండలం ఆగస్టు 26 విజన్ ఆంధ్ర : మగనూరు మండల బిజెవైఎం అధ్యక్షులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన భంగి అశోక్ ను జిల్లా బిజెవైయం అధ్యక్షులు ఎం భరత్ కుమార్ నియమించారు.నూతన అధ్యక్షునికి ఎంపీ డికె అరుణ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గార్లు శాలువా తో సత్కరించారు .. ఈ సందర్భంగా ఎంపీ డికె అరుణమ్మ మాట్లాడుతూ మండలంలోని యువతను పెద్ద ఎత్తున పార్టీలోకి తీసుకువచ్చేల పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అన్నారు నూతన అధ్యక్షునికి సూచించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కర్ని స్వామి, ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, కార్యదర్శి కనకరాజు, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు వెంకట్రాములు,జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్ , దేవరింటి నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కె తిమ్మప్ప, మండల కిసాన్మోర్చ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్వాగత సత్యాన్న, పాల్గొన్నారు.

# రామవరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




అక్కన్నపేట, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మ శ్రీశైలం, బుర్ర ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తోందన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ అక్కన్నపేట మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామని, ఈ కార్డులు అర్హులైన కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహా ధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు తరలిరావాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 26 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ పెన్షనర్ మిత్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీజీఉద్యోగులజేఏసీ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీ గురువారం ఉదయం 11గంటలకు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సిద్దిపేట జిల్లా టీజీఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ, పెన్షనర్ల సమస్యల సాధన కోసం మహా ధర్నా నిర్వహించనున్నారు.ఈ మహా ధర్నా కార్యక్రమానికి హుస్నాబాద్ డివిజన్ శాఖకు చెందిన పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హుస్నాబాద్ శాఖ అధ్యక్షులు టి. రాజగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి బి. లింగా రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేటలో నిర్వహించనున్న మహాధర్నకు ప్రత్యేక ఉద్యోగులు రావాలని మన సమస్యలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక కార్యదర్శి జి.చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులు కోరారు.సంఘ సేవలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హుస్నాబాద్ శాఖ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్యతో ఇబ్బందులు



## గోపాల్ పేట లో డాగ్ స్క్వాడ్ తో పోలీసులు మెడికల్ షాపులలో తనిఖీలు

గోపాల్ పేట ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర)
బుధవారం మండల కేంద్రంలోని కొన్ని మెడికల్ షాపుల్లో జిల్లా చెందిన పోలీసులు డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు

## గోపాల్పేటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



గోపాల్ పేట ఆగస్టు 26:(విజన్ ఆంధ్ర) : గోపాల్పేట మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఆడ పడుచులు బోనాలకు పసుపు కుంకుమతో అందంగా అలంకరించి నైవేద్యాన్ని తయారు చేసిన గడపగడప నుండి బోనం తరలిరావడంతో గోపాల్పేట గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## జక్కిరెడ్డిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీచేసిన సర్పంచ్ ఉప్పరి వెంకటేష్

వడ్డేపల్లి: విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 26 : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జక్కిరెడ్డిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ ఉప్పరి వెంకటేష్ .

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పరి వెంకటేష్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి ఎమ్మెలమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, రేషన్ డీలర్ ఆంజనేయులుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**మంచి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న కేటీఆర్ కాలనీ వాసులకు వాటర్ ట్యాంకర్లను పంపించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డి. అనిల్ రెడ్డి**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 27: ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కేటీఆర్ కాలనీలో గత రెండు రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే శేరిలింగంపల్లి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి. అనిల్ రెడ్డి స్పందించి, తన సొంత ఖర్చుతో కేటీఆర్ కాలనీకి వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించే ఏర్పాట్లు చేశారు. సమయానికి స్పందించి తాగునీటి సమస్యను తీర్చేందుకు చర్యలు తీసుకున్న డి. అనిల్ రెడ్డి పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీలో ఎప్పుడు నీటి సమస్య ఏర్పడినా తమ విజ్ఞప్తికి వెంటనే స్పందిస్తూ వాటర్ ట్యాంకర్లను పంపిస్తున్నందుకు ఆయనకు స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ప్రజల అవసరాల పట్ల ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవాభావంతో ముందుకు వస్తున్న డి. అనిల్ రెడ్డి సేవలను కాలనీవాసులు ఈ సందర్భంగా అభినందించారు.

## భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇవ్వాలి: సిపిఎం పార్టీ డిమాండ్

అచ్చంపేట ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర ) : భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇవ్వాలి వృద్ధులందరికీ పింఛన్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం అచ్చంపేట పట్టణంలో సిఐటియు కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ.. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఉపాధి కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు రెండో విడత మంజూరు చేయాలని, వృద్ధులందరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో శ్రీ ఉమామహేశ్వర ప్రాజెక్టు డిజైన్ మార్చాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింతల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి నందిపేట భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు రాములు, రాధాకృష్ణ, కలమండల సాయిలు, చిన్న రవి, చిక్కుడు సాయిలు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి.. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక:

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఆత్మీయత, ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి పండుగకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా ఈ పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తారు. సోదరులు తమ సోదరీమణులను కాపాడుతామని హామీ ఇస్తూ కానుకలు అందజేస్తారు.

**రాఖీకి ప్రత్యేకమైన చారిత్రక నేపథ్యం:**
రాఖీ పౌర్ణమి పండుగకు భారతీయ సంస్కృతిలో శతాబ్దాల చరిత్ర ఉంది. పురాణాలు, ఇతిహాసాల్లో సోదరసోదరీమణుల అనుబంధానికి సంబంధించిన అనేక కథనాలు కనిపిస్తాయి. శ్రీకృష్ణుడు--ద్రౌపది మధ్య ఉన్న ఆప్యాయతను కూడా రక్షాబంధన్ సంప్రదాయంతో అనుసంధానిస్తూ కథనాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. అలాగే రాజపుత్రుల కాలంలో రక్షాబంధన్‌ను సోదరభావానికి, రక్షణకు ప్రతీకగా పాటించినట్లు చారిత్రక కథనాలు చెబుతున్నాయి.

**రక్షణకు ప్రతీకగా రాఖీ:** 'రాఖీ' అంటే రక్షణకు గుర్తుగా భావిస్తారు. సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టడం వెనుక కేవలం ఒక ఆచారం మాత్రమే కాకుండా, జీవితాంతం పరస్పరం తోడుగా ఉండాలనే భావన దాగి ఉంటుంది. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ పండుగ ప్రధాన ఉద్దేశంగా భావిస్తారు.

**మార్కెట్లలో సందడి:** రాఖీ పౌర్ణమి నేపథ్యంలో పట్టణాలు, గ్రామాల్లో సందడి నెలకొంటుంది. వివిధ రకాల రంగురంగుల రాఖీలు, పిల్లలను ఆకట్టుకునే కార్టూన్ రాఖీలు, సంప్రదాయ డిజైన్లతో కూడిన రాఖీలు మార్కెట్లలో అందుబాటులోకి వస్తాయి. సోదరులకు బహుమతులు ఇచ్చేందుకు దుస్తులు, స్వీట్లు, వాచ్‌లు, పర్సులు తదితర వస్తువులను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతారు. దీంతో పండుగకు ముందు మార్కెట్లలో కొనుగోళ్ల సందడి కనిపిస్తుంది.

**కుటుంబ సభ్యుల కలయిక:** ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య తదితర కారణాలతో వివిధ ప్రాంతాల్లో ఉంటున్న సోదరసోదరీమణులు రాఖీ పండుగ సందర్భంగా తమ స్వస్థలాలకు చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంటుంది. సోదరీమణులు సోదరులకు హారతులు ఇచ్చి, తిలకం దిద్ది, రాఖీ కట్టి స్వీట్లు తినిపిస్తారు. సోదరులు సోదరీమణులకు బహుమతులు అందజేసి తమ ప్రేమను చాటుకుంటారు.

**మారుతున్న కాలానికి అనుగుణంగా..** కాలం మారుతున్న కొద్దీ రాఖీ పండుగను జరుపుకునే విధానంలోనూ మార్పులు వచ్చాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సోదరసోదరీమణులు కొరియర్, పోస్టల్ సేవల ద్వారా రాఖీలు పంపించుకోవడంతో పాటు వీడియో కాల్స్ ద్వారా ఒకరినొకరు పలకరించుకుంటున్నారు. అయినప్పటికీ రాఖీ పండుగ వెనుక ఉన్న ఆప్యాయత, అనుబంధం, పరస్పర రక్షణ అనే భావన మాత్రం మారలేదు.

# సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో బూట్లు, బెల్టుల పంపిణీ..

## – విద్యార్థులకు ప్రేరణ సదస్సు

చౌటకూర్ ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ ప్రభుత్వం మంజూరు చేసిన బూట్లు, బెల్టులను మంగళవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సంగమేశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ, ఇర్ఫానా తబస్సుమ్, సిద్దేశ్, ప్రభాకర్, పీఈటీ నాగేష్, క్రాఫ్ట్ టీచర్ విజయశ్రీ, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణాత్మక (మోటివేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. 2020 జాతీయ స్థాయి 'ఇన్‌స్పైర్' అవార్డు గ్రహీత, ఇటీవల పేటెంట్ సాధించిన భూమిక ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, రోజువారీ సమస్యల పరిష్కారానికి కొత్త పరికరాలు, ఆలోచనలను ఎలా రూపొందించవచ్చో ఆమె ఉపాధ్యాయులతో కలిసి వివరించారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, పరిశోధనా ఆసక్తిని పెంపొందించేలా ఉత్సాహభరితంగా సాగింది.

# డివైడర్‌ను ఢీకొని బోల్తా పడిన ఆటో

## – ఒకరికి తీవ్ర గాయాలు..

## – జిల్లా ఆసుపత్రికి తరలింపు

చౌటకూర్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలం శివంపేట వద్ద జాతీయ రహదారిపై బుధవారం ఆటో ప్రమాదానికి గురైంది. నారాయణఖేడ్ వైపు వెళ్తున్న ఆటో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాద సమయంలో ఆటోలో ఐదుగురు ప్రయాణికులు ఉన్నారు. వారిలో గణేశ్ (18) తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటీ ప్రవంతి, పైలట్ రమేశ్ ఘటనా స్థలానికి చేరుకుని గణేశ్‌కు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిమ్స్ లో వైద్య చికిత్స నిమిత్తం గౌరవ ఎమ్మెల్సీ & టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

## – బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత...



నిజామాబాద్ ఆగస్టు26: ( విజన్ ఆంధ్ర ) : నియోజకవర్గంలో అవసరమైన వారికి నిమ్స్‌లో చికిత్స పొందేందుకు ఎల్వోసీ అందజేస్తున్నట్లు గౌరవ ఎమ్మెల్సీ & టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. నగరంలోని ఆర్&బి అతిథి గృహంలో బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేశారు.

ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్సీ & టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన వారికి ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని దాముల బస్తి (13వ వార్డు) కు చెందిన మొహమ్మద్ జాఫర్ కి బైలటరల్ హిప్ రీప్లేస్మెంట్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ. 2.00 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు.

# నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలంగాణ వాసుల సహాయార్థం హెల్ప్‌లైన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 26, 2026 : నేపాల్‌లో సంభవించిన భారీ వరదల కారణంగా అక్కడ చిక్కుకున్న లేదా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ వాసులకు అవసరమైన సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. నేపాల్‌లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అక్కడ ఉన్న తెలంగాణ వాసులకు అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ మరియు సమన్వయ కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నేపాల్‌లో ఉన్న తెలంగాణ వాసులకు అవసరమైన సహాయం అందించేందుకు తెలంగాణ భవన్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ), ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం తో పాటు ఇతర సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నారు. నేపాల్‌లో ఉన్న తెలంగాణకు చెందిన యాత్రికులు, పర్యాటకులు లేదా ఇతర వ్యక్తులతో సంప్రదింపులు జరపలేకపోతున్న కుటుంబ సభ్యులు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చు. సహాయక చర్యల సమన్వయాన్ని సులభతరం చేసేందుకు సంబంధిత వ్యక్తుల పేరు, పాస్‌పోర్ట్ వివరాలు, మొబైల్ నంబర్, నేపాల్‌లో ప్రస్తుతం ఉన్న లేదా చివరిగా తెలిసిన ప్రాంతం, ట్రావెల్/టూర్ ఆపరేటర్ వివరాలు, కుటుంబ సభ్యుల సంప్రదింపు వివరాలను హెల్ప్‌లైన్ అధికారులకు అందించాలి.

హెల్ప్‌లైన్ నంబర్లు:

శ్రీమతి వందన
పీఎస్ టు రెసిడెంట్ కమిషనర్ & లైజన్ హెడ్
మొబైల్: 9871999044

శ్రీ సి.హెచ్. చక్రవర్తి
పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
మొబైల్: 9949351270

శ్రీ జి. రక్షిత్ నాయక్
లైజన్ ఆఫీసర్
మొబైల్: 9618597969

నేపాల్‌లో ఉన్న తెలంగాణ వాసులకు అవసరమైన సహాయం అందించేందుకు హెల్ప్‌లైన్ అధికారులు అందుబాటులో ఉంటారు. హెల్ప్‌లైన్‌కు అందే విజ్ఞప్తులను ప్రాధాన్యతా ప్రాతిపదికన సంబంధిత కేంద్ర ప్రభుత్వ విభాగాలు, ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సహాయం అందించేందుకు సమన్వయం చేస్తారు.

నేపాల్‌లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన తదుపరి చర్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటుంది.

# కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ప్రభుత్వ భూమి గోల్‌మాల్?



- 10 మీటర్ల వెడల్పుతో అర కిలోమీటర్ మేర రహదారి నిర్మాణం
- రైతుల భూములు ఇవ్వాలంటూ రియల్ ఎస్టేట్ నిర్వాహకుల ఒత్తిళ్లు?
- ప్రభుత్వ భూమిలో రాత్రింబవళ్లు పనులు..
- పట్టించుకోని అధికారులు?
- ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదంటున్న రైతులు
- ప్రభుత్వ భూమి పరిరక్షణకు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్
- రూ.100 కోట్లకు పైగా విలువైన స్థలంలో రాత్రింబవళ్లు రోడ్డు నిర్మాణ పనులు
- రోడ్డు కోసం తమ భూములు ఇవ్వాలంటూ రైతులపై ఒత్తిళ్లు, బెదిరింపులు

రంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 25(విజన్ ఆంధ్ర ): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కొంగర కలాన్‌లో ప్రభుత్వ భూమి వ్యవహారం కలకలం రేపుతోంది. ఓ ప్రైవేటు వెంచర్‌కు రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వ భూమినే వినియోగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నంబర్ 289లోని ప్రభుత్వ భూమిలో సుమారు పది ఎకరాల వరకు ఆక్రమణకు గురవుతున్నట్లు స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందని చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే ఈ వ్యవహారం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో రాత్రింబవళ్లు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా నిర్మిస్తున్న రేడియల్ రహదారిని ఆసరాగా చేసుకుని కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్రైవేటు వెంచర్‌కు చేరుకునేందుకు ప్రభుత్వ భూమి నుంచి సుమారు 10 మీటర్ల వెడల్పుతో దాదాపు అర కిలోమీటర్ మేర రహదారి నిర్మిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ భూమిని వినియోగించి ప్రైవేటు వెంచర్‌కు దారి ఏర్పాటు చేయడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, రోడ్డు నిర్మాణం కోసం తమ సొంత భూములను కూడా ఇవ్వాలంటూ రియల్ ఎస్టేట్ నిర్వాహకులు ఒత్తిళ్లు తెస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. భూములు విక్రయించకపోతే కొంతకాలం లీజుకు ఇవ్వాలని కోరుతున్నారని, అందుకు నిరాకరిస్తే ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. ప్రభుత్వ భూమిలో పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజావాణి కార్యక్రమంలో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి పరిరక్షణతో పాటు అనుమతులు లేకుండా జరుగుతున్న రహదారి నిర్మాణ పనులపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానిక రైతులు, ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూమిని ప్రైవేటు ప్రయోజనాలకు వినియోగిస్తున్నారన్న ఆరోపణలపై అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### అకోలా-నాందేడ్-సంగారెడ్డి 161 జాతీయ రహదారిపై రాత్రివేళల్లో

# యథేచ్ఛగా అక్రమ కలప రవాణా..

## – నిమ్మకు నీరెత్తినట్లు అటవీ శాఖ!



-పుల్కల్, చౌటకూర్ మండలాల్లో విచ్చలవిడిగా చెట్ల నరికివేత
- పగలు గొడ్డలి వేటు.. రాత్రి జాతీయ రహదారి మీదుగా ఇతర ప్రాంతాలకు తరలింపు
- పట్టించుకోని అధికారులు.. రైతులు, పర్యావరణ ప్రేమికుల తీవ్ర ఆగ్రహం
- అకోలా-నాందేడ్-సంగారెడ్డి 161వ పై నిఘా పెంచి కలప మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

చౌటకూర్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర ): ఉమ్మడి పుల్కల్, చౌటకూర్ మండలాల పరిధిలో అక్రమ కలప వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా చెట్లను నరికివేస్తూ,అకోలా--నాందేడ్--సంగారెడ్డి 161వ జాతీయ రహదారి మీదుగా రాత్రివేళల్లో దర్జాగా కలపను తరలిస్తున్నా అటవీ శాఖ, నిఘా అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పగలు నరికివేత.. రాత్రి జాతీయ రహదారిపై స్మగ్లింగ్ పుల్కల్, చౌటకూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో కలప స్మగ్లర్లు పక్కా వ్యూహంతో వ్యవహరిస్తున్నారు. పగటి పూట గుట్టుచప్పుడు కాకుండా ఏపుగా పెరిగిన చెట్లను నరికి, పొలాల వద్ద మరియు నిర్మానుష్య ప్రాంతాల్లో గుట్టలుగా పోస్తున్నారు. అనంతరం అర్ధరాత్రి, తెల్లవారుజాము సమయంలో ట్రాక్టర్లు, డీసీఎంలలో లోడ్ చేసి 161వ జాతీయ రహదారి గుండా సమీప పట్టణాలు, ఇతర రాష్ట్రాలు, కలప డిపోలకు దర్జాగా తరలిస్తున్నారు. నిత్యం టన్నుల కొద్దీ కలప నేషనల్ హైవే మీదుగా అక్రమంగా తరలిపోతున్నా చెక్‌పోస్టులు, క్షేత్రస్థాయి నిఘా పూర్తిగా కరువైందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.దెబ్బతింటున్న పర్యావరణ సమతుల్యత జాతీయ రహదారికి ఇరువైపులా, గ్రామాల పరిధిలోని పొలాల గట్లపై ఎన్నో ఏళ్ల తరబడి పెరిగిన భారీ వృక్షాలను సైతం కలప వ్యాపారులు స్వార్థ ప్రయోజనాల కోసం నేలమట్టం చేస్తున్నారు. దీనివల్ల పచ్చదనం కనుమరుగై పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే రైతాంగం సతమతమవుతుంటే, ఉన్న చెట్లను కూడా విచక్షణారహితంగా నరికేస్తుండటంతో భవిష్యత్తులో తీవ్రమైన వాతావరణ మార్పులు, వర్షాభావం ఏర్పడే ప్రమాదం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర నిరసన జాతీయ రహదారిపై రాత్రిపూట విచ్చలవిడిగా వాహనాల్లో కలప తరలింపు సాగుతున్నా అటవీ శాఖ, రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కలప మాఫియాతో అధికారులు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, 161వ జాతీయ రహదారిపై ప్రత్యేక తనిఖీ బృందాలు, మొబైల్ పెట్రోలింగ్ ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకోవాలని పుల్కల్, చౌటకూర్ మండలాల గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. చెట్లను నరికివేస్తున్న ముఠాలను గుర్తించి, రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలను సీజ్ చేసి నిందితులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

# కవాడిపల్లిలో అక్రమ నిర్మాణాల దందా?



నిబంధనల ప్రకారం నిర్మాణ అనుమతులు, పన్నులు, ఇతర రుసుములు చెల్లించాల్సి ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా పనులు కొనసాగించడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి..

ఫిర్యాదులు చేసినా.. పట్టించుకోవడం లేదంటున్న గ్రామస్తులు

ఈ నిర్మాణ వ్యవహారంపై ఇప్పటికే ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యను ‘మామూలు’ వ్యవహారంగా తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణ పనులు ఆపించి, అనుమతులు, పన్నులు, రుసుములు, భూమి వినియోగ నిబంధనలు తదితర అంశాలపై సమగ్రంగా విచారణ చేయాల్సిన అధికారులు ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోతున్నారు.

పంచాయతీ కార్యదర్శి సమాధానంపై అసంతృప్తి

భారీ నిర్మాణానికి సంబంధించి కవాడిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని గ్రామస్తులు అంటున్నారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పన్నుల చెల్లింపులు, హెచ్ఎండీఏ ప్రక్రియ, పంచాయతీ పరిధిలో తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాల్సిన అధికారులు మౌనం వహించడం పలు అనుమానాలకు కారణమవుతోందని పేర్కొంటున్నారు.

దాదాపు రూ.2 కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం?

సదరు భారీ నిర్మాణం విషయంలో ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు, రుసుములు, జరిమానాలు తదితరాలను పరిగణనలోకి తీసుకుంటే సుమారు రూ.2 కోట్ల మేర ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ మొత్తంపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. సంబంధిత శాఖలు రికార్డులను పరిశీలించి వాస్తవంగా ప్రభుత్వానికి ఎంత మేర ఆదాయ నష్టం వాటిల్లిందో వెల్లడించాలని వారు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

కవాడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న భారీ నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, హెచ్ఎండీఏ దరఖాస్తు వివరాలు, పంచాయతీ పన్నులు, ఇతర రుసుముల చెల్లింపులను పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే నిర్మాణదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు, రుసుములు, జరిమానాలను వసూలు చేయాలని కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ఇలాంటి నిర్మాణాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కవాడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సదరు నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు కోరుతున్నారు.



# పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...

## సరస్వతి నగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి...

బోధన్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని 35వ వార్డు సరస్వతి నగర్ పోచమ్మ గుడి సమీపంలో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం 35వ వార్డు కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి తో కలిసి చైర్ పర్సన్ తూము పద్మ పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడితే వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోకుండా ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని ఆమె పేర్కొన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. 35వ వార్డుతో పాటు పట్టణంలోని అన్ని వార్డుల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ ఛైర్పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నేత జెఎస్ఆర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ మాతృమూర్తి కొన్ని రోజుల క్రితం అనసూయ మృతి చెందడముతో మరియు మాజీ వార్డు మెంబర్ మహ్మద్ కమల్ సాబ్ ఇటీవల మృతి చెందడంతో ఇరువురి కుటుంబాలను వారి కుటుంబ సభ్యులు కరీం, హైదర్, హిమం, హుస్సేన్, ఖాసీం లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, న్యాయవాది వడ్లకొండ రవి, గొల్లపల్లి విరాచారి, రాయికుంట చందు, మురళి కృష్ణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలను నాటి సంరక్షిస్తేనే పచ్చదనం: ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డితో కలిసి బుధవారం చేవెళ్ల పురపాలక సంఘం పరిధిలోని మోడల్ కాలనీలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... వనమహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నాటిన మొక్కలను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా సంరక్షించినప్పుడే వాటి ప్రయోజనం ప్రజలకు అందుతుందని పేర్కొన్నారు. చెట్ల పెంపకంతో స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు వాతావరణ సమతుల్యత కాపాడబడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం తమ పరిసరాల్లో మొక్కలను నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రజల



భాగస్వామ్యంతోనే పచ్చని చేవెళ్లను నిర్మించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కో. ఆప్షన్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్లు, సర్పంచుల సంఘం అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాబాద్ పిఏసిఎస్ నూతన పాలక మండలిని నియమించాలి

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య కి వినతి పత్రం**

**- పార్టీ కార్యకర్తల, స్థానిక నాయకుల అభిప్రాయాలను తీసుకోవాలి**

**- జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



షాబాద్, ఆగస్టు 26(విజన్ ఆంధ్ర): షాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) నూతన పాలక మండలి ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతిపాదించిన విధంగా కొత్త పాలక మండలిని ఏర్పాటు చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కోరారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేకు బుధవారం లేఖ సమర్పించి తమ అభ్యర్థనను తెలియజేశారు. ప్రస్తుతం ప్రతిపాదించిన కమిటీకి బదులుగా పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం కల్పించే విధంగా పిఏసిఎస్ నూతన పాలక మండలిని నియమించాలని వారు కోరారు. సహకార సంఘం కార్యకలాపాలు రైతులకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా సమర్థులైన వారిని పాలక మండలిలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు నవనీత స్వామి, ప్రభాకర్ రెడ్డి, లావణ్య చెన్నయ్య, సబితా గోవర్ధన్ రెడ్డి, స్వరూప మహేందర్ గౌడ్, అశోక్, సందీప్, సవిత సుభాష్ చంద్ర, శాంతమ్మ యాదయ్య, రాజేందర్ రెడ్డి, మంగమ్మ పోచయ్యతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ నాయక్, అంజనైలు, రాహుల్, యాదయ్య, కిషోర్, రఫీక్, సుభాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శేఖర్, వెంకటేష్, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, సూర్య, గౌరీ, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజు, గోపాల్, రాఘవేందర్, మాధవరెడ్డి, మాణిక్యం తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వసతులే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర) : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ 15వ వార్డులో మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజఆగిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్‌రెడ్డితో కలిసి దండు మాణెమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి వార్డులో అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తిచేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపడుతోందన్నారు. వార్డు అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# జోగిపేటలో డాకూరి గాలయ్య 35వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

**- మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియ శిష్యుడు**

**- కాంగ్రెస్ కార్యాలయంలో చిత్రపటానికి నివాళు లర్పించిన నాయకులు, కార్యకర్తలు**

జోగిపేట,ఆగస్టు 26:– మాజీ సర్పంచ్, నుండి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు డాకూరి గాలయ్య 35వ వర్ధంతి వేడుకలు బుధవారం జోగిపేట పట్టణ కేంద్రంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాకూరి గాలయ్య మనుమడు, మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్, జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డి అరుణ్ కుమార్, కొషికె రాజశేఖర్, ఆత్మా కమిటీ డైరెక్టర్లు ఖాలేద్, చేనేత సంఘం డైరెక్టర్ చిట్యాల మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లె యాదగిరి, మైనారిటీ సీనియర్ నాయకులు మోసిన్ భాయ్, కొత్త శ్రీనివాస్, రమేష్ గౌడ్, డాకూరి నాగరాజు, ఆకుల నందు, భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..




“డాకూరి గాలయ్య అన్న కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటి వారు. సర్పంచ్ గా, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారు. ఆయన చూపిన మార్గం నేటి తరం కార్యకర్తలకు ఆదర్శం” అని అన్నారు.

# బోధన్‌లో ఘనంగా మిలాద్–ఉన్–నబీ వేడుకలు...

బోధన్, ఆగష్టు26 (విజన్ ఆంధ్ర) : పవిత్ర ప్రవక్త హజ్రత్ మహమ్మద్ జన్మదినం పురస్కరించుకుని బోధన్ పట్టణంలో మిలాద్–ఉన్–నబీ వేడుకలను బుధవారం ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. యువకులు, చిన్నపిల్లలు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ?పట్టణంలోని ముఖ్య కూడళ్ల గుండా సాగిన ఈ ఊరేగింపులో ప్రవక్తను కీర్తిస్తూ నినాదాలు చేశారు. ?స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ర్యాలీలో పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్–ఉన్–నబీ శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.

# జర్నలిస్టుల ఆపద్బాంధవుడు మంత్రి దామోదర్ రాజనర్సింహ

**- జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి ముదిరాజ్**



సంగారెడ్డి ఆగస్టు 26:– అందోల్ నియోజకవర్గ సీనియర్ పాత్రికేయులు అల్లాదుర్గం భూమయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం సీనియర్ జర్నలిస్ట్ మునిపల్లి యాదగిరి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పొన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో అప్పటికప్పుడే స్పందించి హాస్పిటల్ కు చేరుకొని మెరుగైన వైద్య చికిత్స కోసం ఆస్పత్రి డాక్టర్ తో మాట్లాడారు. నాకు అత్యంత సన్నిహితుడు మెరుగైన వైద్యం చేయాలని సూచించారు. ఆస్పత్రిలో సీనియర్ పాతికేయలు భూమయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, నేనున్నానని మంత్రి దామోదర్ రాజనర్సింహ భరోసానిచ్చారు. మెరుగైన వైద్యం చేయించిన మంత్రి దామోదర్ కు ఆందోల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అల్లాదుర్గం భూమయ్య మెరుగైన వైద్య సేవలు అందడంతో ప్రస్తుతం కోలుకొంటున్నా విషయం మంత్రి కి తెలియజేయడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మళ్లీ యధావిధి స్థానానికి రావాలని అన్నారు. మంత్రి చేసిన సహాయ సహకారాలువెలకట్టలేనివని యాదగిరి అన్నారు. మంత్రి సేవలు ఆందోల్ జర్నలిస్ట అందిస్తున్న సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకుంటారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యులు మునిపల్లి యాదగిరి అన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం...

బోధన్, ఆగష్టు26 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని 11కేవీ రాకాసిపేట్ ఫీడర్ మెయింటెనెన్స్, ట్రీ కటింగ్ వలన రాకాసిపేట్ భీముని గుట్ట, గౌడ్స్ కాలనీ గల కాలనీలకు నేడు గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ బోధన్ పట్టణ-1 ఏఈ నాయిని కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# షాబాద్ మండలంలోని ముద్దెంగూడలో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన

**- జేవీఆర్డీఎస్ హెడ్ సంపత్ కుమార్**

**- వెల్సన్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్**

షాబాద్, ఆగస్టు 26(విజన్ ఆంధ్ర): షాబాద్ మండలం ముద్దెంగూడ గ్రామంలో వెల్స్పున్ ఫౌండేషన్ సహకారంతో,గ్రామ సర్పంచ్ నర్సిములు, జేవీఆర్డీఎస్––జన వికాస్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్స్పున్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్, జేవీఆర్డీఎస్ హెడ్ సంపత్ కుమార్

ఈ సందర్భంగా మాట్లాడుతూ... సేంద్రీయ వ్యవసాయం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడం, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తి, రైతులకు కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆసక్తి ఉన్న రైతులతో కలిసి సేంద్రీయ వ్యవసాయ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు సేంద్రీయ వ్యవసాయం ఎంతో దోహదపడుతుందన్నారు. రైతుల సమస్యలు,



సందేహాలను తెలుసుకుని తగిన సూచనలు, సలహాలు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వెల్సస్పన్ ఫౌండేషన్, జేవీఆర్డీఎస్ చేస్తున్న కృషిని రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, రాజు, ఉపసర్పంచ్ శివకుమార్, ఎఫ్ పి ఓ సభ్యులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# 22-ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**- అఖిల భారత హిందూ మహాసభ నాయకులు కొనకటి రమేష్ రెడ్డి**

నల్లబెల్లి, ఆగస్ట్ 26(విజన్ ఆంధ్ర): రాష్ట్రవ్యాప్తంగా 22–ఏ నిషేధిత భూముల జాబితాలో భూములను చేర్చడం, తొలగించడం విషయంలో నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని అఖిల భారత హిందూ మహాసభ నాయకులు కొనకటి రమేష్ రెడ్డి కోరారు. ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న భూములు 22–ఏ జాబితాలోకి చేరడంతో వాటి విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు తదితర లావాదేవీలు నిలిచిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల భూయజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు, నిషేధిత బదలాయింపులకు సంబంధించిన భూములను 22–ఏ పరిధిలో ఉంచడం అవసరమేనని, అయితే చట్టబద్ధమైన ప్రైవేటు భూములను సరైన విచారణ లేకుండా నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రమేష్ రెడ్డి అన్నారు. భూమి యజమానికి ముందస్తు సమాచారం ఇవ్వడం, సంబంధిత రికార్డులను పరిశీలించడం, అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించడం వంటి విధానాలను



పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. జిల్లాల వారీగా 22–ఏ జాబితాను సమగ్రంగా సమీక్షించి, తప్పుగా చేర్చిన భూములను నిర్దిష్ట కాలపరిమితిలో తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి భూమికి సంబంధించిన కారణాలు, రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక అధికారులను నియమించి నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

భూములపై అనిశ్చితి కొనసాగడం వల్ల ప్రజలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు అభివృద్ధి కార్యకలాపాలపై కూడా ప్రభావం పడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పారదర్శకమైన, చట్టబద్ధమైన విధానంతో 22–ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కొనకటి రమేష్ రెడ్డి కోరారు.



## ఆంజనేయ నగర్ రెసిడెన్స్ ఎన్నికల్లో జె. మహేందర్ ప్యానల్ ఘన విజయం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట ఆంజనేయ నగర్ రెసిడెన్స్ ఎన్నికల్లో జె. మహేందర్ ప్యానల్ ఘన విజయం సాధించింది. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జె. మహేందర్ ప్యానల్ సభ్యులను వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆంజనేయ నగర్ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, కాలనీవాసుల సంక్షేమం కోసం నూతన పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

కాలనీ భద్రతపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రస్తుతం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు కాలనీవాసుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని తెలిపారు. ఇందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు.

నూతన పాలకవర్గం కాలనీవాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అందరి సహకారంతో ఆంజనేయ నగర్‌ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో ఉప్పల శేఖర్ గుప్తా, జె. మహేందర్ ప్యానల్ సభ్యులు, కాలనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అడవి ఆహార పదార్థాలు ఔషధ మూలికలపై సాంప్రదాయ జ్ఞాన డాక్యుమెంటేషన్ పైఅవగాహన

వెంకటాపురం ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర) : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధిలో లో గల పెంకవాగు గ్రామంలో కమ్యూనిటీ హాల్ లో అడవి ఆహార పదార్థాలు , ఔషధ మూలికలపై సాంప్రదాయ జ్ఞాన డాక్యుమెంటేషన్ పైన అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఫ్ బి ఒ అశ్విని ఫ్ స్ ఓ చంద్రమోహన్ సర్పంచ్ చందా శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి ఆహార పదార్థాలు మరియు ఔషధ మూలికలు గ్రామీణ, గిరిజన సమాజాల జీవన విధానంలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. తరతరాలుగా ప్రజలు అడవిలో లభించే వివిధ ఆకులు, కాయలు, పండ్లు, వేర్లు, గింజలు మరియు ఇతర సహజ వనరులను ఆహారంగా ఉపయోగిస్తూ వస్తున్నారు. అదేవిధంగా, స్థానికంగా లభించే ఔషధ మొక్కల ఉపయోగం, వాటి గుర్తింపు, సేకరణ సంప్రదాయ వినియోగంపై విలువైన జ్ఞానం సమాజంలో ఉంది.

ఈ అధ్యయనం యొక్క ప్రధాన ఉద్దేశ్యం స్థానిక ప్రజల్లో ఉన్న అడవి ఆహారాలు మరియు ఔషధ మూలికలకు సంబంధించిన సాంప్రదాయ జ్ఞానాన్ని సేకరించి, పద్ధతిగా నమోదు చేయడం. ఈజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడంతో పాటు, జీవవైవిధ్య పరిరక్షణ స్థానిక సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు దోహదపడటం ఈ డాక్యుమెంటేషన్ యొక్క ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ యానిమేటర్స్ ప్రశాంత్ , నరేష్ ఉషా ఇందిరా, పద్మ గ్రామస్థులు పాల్గొన్నారు.



# పశువుల బీమాతో రైతుకు రూ.50 వేల ఆర్థిక భరోసా

లింగాల గణపురం ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం సిఎస్సీ సెంటర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన AIC కంపెనీ ద్వారా పశువులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో రైతు కొత్తపేట భాస్కర్ తన ఆవుకు రూ.50 వేల బీమా చేయించగా, అనారోగ్యంతో ఆవు మృతి చెందింది.

బీమా నిబంధనల ప్రకారం సిఎస్సీ సెంటర్ నిర్వాహకులు రాజోజు మహేష్ ఆధ్వర్యంలోAIC కంపెనీ ద్వారా క్లెయిమ్ ప్రక్రియను పూర్తి చేయగా, మృతి చెందిన పది రోజుల్లోపే రైతుకు రూ.50,000 బీమా చెక్కును అందజేశారు.

తక్కువ సమయంలోనే బీమా పరిహారం అందడంతో రైతు భాస్కర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేటు కంపెనీలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పశువుల బీమా రైతులకు ఎంతో ఉపయోగకరంగా, భరోసానిచ్చే విధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

రైతులకు పశువుల బీమా ఆర్థిక భరోసాగా నిలుస్తోందని సిఎస్సీ నిర్వాహకులు రాజోజు మహేష్ తెలిపారు.



# కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి

## ధూమ, మద్యపానానికి దూరంగా ఉండాలి, బిపి,షుగర్ తోనే కిడ్నీ వ్యాధులు, నెఫ్రాలజీ వైద్యుడు ప్రశాంత్ రావు

మంచిర్యాల టౌన్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర): కిడ్నీ సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ముందస్తు తగు జాగ్రత్తలు తీసుకోవాలని యశోద ఆసుపత్రి నెఫ్రాలజిస్ట్ సీనియర్ వైద్యుడు ప్రశాంత్ రావు తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషిలో క్రియాటిన్ లెవెల్ ఒక శాతానికి లోపు ఉండే విధంగా చూసుకుంటూ ఈజిఎఫ్ 60 నుండి 90 వరకు మాత్రమే ఉంటే సాధారణ స్థాయిగా పరిగణించవచ్చు అన్నారు.రాత్రుల్లో అతిగా మూత్ర విసర్జన చేస్తున్నటువంటి వారికి కాళ్లు వాపులు ఎక్కి,ఆకలి తగ్గడం జరుగుతుందని ఈ పరిస్థితులలో ఇబ్బందులు పడుతున్నటువంటి వారు వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. డయాలసిస్ ద్వార 50 శాతం ఆయుషు తగ్గిపోతుందని కుటుంబ సభ్యులలో బ్లడ్ గ్రూప్ కలిసి నటువంటి వారు ఒక కిడ్నీ దానం చేయడం ద్వారా వారు పూర్తిస్థాయిలో జీవన విధానాన్ని మెరుగు పరుచుకొని తిరిగి ఆనందం గా గడపవచ్చు అన్నారు.జీవనధార ద్వారా ఆన్లైన్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి వారికి రెండు సంవత్సరాల పైబడి అవయవాలు లభించే వీలు కలుగుతుందని అన్నారు. ప్రాణాపాయ స్థితికి వెళ్లకుండా ఉండేందుకు ముందస్తు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ద్రవాహారం,జీవనశైలి తగినంత నీరు తాగడం,

రోజుకు కనీసం 2 నుండి 3 లీటర్ల నీరు తాగాలని.ఇది కిడ్నీల నుండి వ్యర్థాల,సోడియం బయటకు వెళ్లడానికి సహాయపడుతుందని అన్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం ఉప్పు (సోడియం),ప్రాసెస్ చేసిన ఆహారాలు, జంక్ ఫుడ్‌ను తగ్గించాలని.తాజా పండ్లు, కూరగాయలు,నట్స్ ఎక్కువగా



తీసుకోవాలని ?క్రమబద్ధమైన వ్యాయామం ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల నడక లేదా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉండి కిడ్నీలపై ఒత్తిడి తగ్గుతుందని

వైద్యపరమైన జాగ్రత్తలు

రక్తపోటు బిపి,షుగర్ డయాబెటిస్ నియంత్రణ అని కిడ్నీ వైఫల్యానికి బిపి, డయాబెటిస్ ప్రధాన కారణాలు అన్నారు.వీటిని క్రమం తప్పకుండా పరీక్షించుకుంటూ అదుపులో ఉంచుకోవాలని సూచించారు.

నొప్పి నివారణ బిళ్లలు పెయిన్ కిల్లర్స్ తగ్గించాలి అని డాక్టర్ సలహా లేకుండా తరచుగా లేదా ఎక్కువగా పెయిన్ కిల్లర్స్ వాడటం కిడ్నీలకు తీవ్ర హాని కలిగిస్తుందని.ధూమపానం,మద్యపానానికి దూరం ఉండాలి అని.పొగతాగడం వల్ల కిడ్నీలకు రక్తప్రసరణ తగ్గుతుందన్నారు.ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం శ్రేయస్కర ఆరోగ్యం అని ముందస్తు పరీక్షలు

40 ఏళ్లు పైబడిన వారు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు, కుటుంబంలో డయాబెటిస్,కిడ్నీ సమస్యల చరిత్ర ఉన్నవారు ఏటా కనీసం ఒకసారి రక్త పరీక్ష (సెరమ్ క్రియేటిన్)తోపాటు మూత్ర పరీక్ష (ఉరిన్ రొటీన్ ) చేయించుకోవడం మంచిది అన్నారు. అయినప్పటికీ కిడ్నీ వ్యాధులతో ఉన్నటువంటి వారికి కిడ్నీ ప్లాంటేషన్ చేసేందుకు ఢిల్లీ ఎయిమ్స్ లో పనిచేసిన అనుభవంతో సురక్షిత కరమైన ఆరోగ్యాన్ని కల్పించే విధంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మా తండ్రిగారు సింగరేణి సమస్యలు ఉద్యోగం చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజల పరిస్థితులు జీవన విధానం చాలా వరకు తెలుసన్నారు.కోల్డ్ బెల్ట్ ప్రాంతాలైన ఇల్లందు, గోదావరిఖని,మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి విద్యాభ్యాసం ముగించుకొని ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబిబిఎస్,ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్ లో మూత్రపిండాలు ప్రత్యేక వైద్య నిపుణులుగా చదువుకుని ఉద్యోగం చేసిన అనుభవం ఉ ందన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్‌జర్లలో అంగడి బజార్ ప్రారంభం

**- రైతులకు, గ్రామీణ ప్రజలకు మరింత ప్రయోజనం**

**- చిన్నకారు రైతులకు అండగా అంగడి బజార్.**

**- 20--30 గ్రామాల ప్రజలకు మేలు**

**- గ్రామ సర్పంచ్ రాత్లావత్ బాబు నాయక్ వెల్లడి**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఆగస్టు 26: గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, స్థానిక వ్యాపార కార్యకలాపాలను ప్రోత్సహించడంతో పాటు చిన్నకారు రైతులకు అండగా నిలిచే లక్ష్యంతో ఫరూక్ నగర్ మండలం వెల్‌జర్ల గ్రామంలో అంగడి బజార్‌ను ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కొబ్బరికాయ కొట్టి, పూజా ప్రారంభించి అంగడి బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ...చిన్నకారు రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు పండించిన కూరగాయలు, ఇతర పంటలకు స్థానికంగానే మార్కెట్ లభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులకు మెరుగైన ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశంతో అంగడి బజార్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు అభివృద్ధే గ్రామ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. అంగడి బజార్ అందుబాటులోకి రావడంతో వెల్‌జర్ల గ్రామ రైతులు, చిన్న




వ్యాపారులు, చిరు వ్యాపారులకు ఒక వేదిక లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు తాము పండించిన కూరగాయలను స్థానికంగానే విక్రయించుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. దీంతో రైతులకు రవాణా ఖర్చులు, మధ్యవర్తులపై ఆధారపడే పరిస్థితి కొంతవరకు తగ్గుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వెల్‌జర్ల మీదుగా రాకపోకలు సాగించే దాదాపు 20 నుంచి 30 గ్రామాల ప్రజలకు కూడా ఈ అంగడి బజార్ ఎంతో మేలు చేస్తుందని సర్పంచ్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలకు నాణ్యమైన, తాజా కూరగాయలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక మార్కెట్లను బలోపేతం చేయడం ద్వారా రైతులకు, వినియోగదారులకు పరస్పర ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

గ్రామ ప్రజల సహకారంతో అంగడి బజార్‌ను మరింత అభివృద్ధి చేసి, ప్రతి రైతుకు, ప్రతి గ్రామస్తుడికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఆర్. బాబు నాయక్ తెలిపారు. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహిస్తూ వెల్‌జర్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు.రైతు సంక్షేమమే లక్ష్యమని,గ్రామ అభివృద్ధే ధ్యేయంగా అంగడి బజార్‌ను మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచ్ బాబు నాయక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ దొడోల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు అనితా ఆచారి, రవి నాయక్, ప్రవళిక మహేష్, దొడ్డి రవీందర్ లక్ష్మీ, తుప్పరి రమేష్, వెంకటయ్య నాయక్, కావాలి లక్ష్మయ్య, లావణ్య దేవేందర్, తుప్పరి వనజాకుమార్, చందు నాయక్‌తో పాటు గ్రామ సీనియర్ నాయకులు అనిమి బాలరాజు గౌడ్, శివరాజ్ గౌడ్, కటికెల తిరుపతి యాదవ్, కేవీఎం, కావాలి జగన్, జయరామ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, తుప్పరి శివకుమార్, తుప్పరి రమేష్, యాదయ్య, కావాలి యాదయ్య, జంగారి రవి, రాఘవేందర్, గోపాల్ గౌడ్, ప్రభాకర్, కావాలి నర్సింలు, వొట్టేల అంజయ్య, అనజనేయులు గౌడ్, లింగా చారి, కావాలి జంగయ్య, రాఘవేందర్ గౌడ్, హరీష్, తుప్పరి శంకర్, తుప్పరి అశోక్, తుప్పరి పవన్, వరప్రసాద్, నాను, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నాభావు సాఠె ఆశయాలను కొనసాగిద్దాం

గాదిగూడ,ఆగస్టు 26( విజన్ ఆంధ్ర): పేదలు, కార్మికులు, శ్రామికులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సాహిత్యం ద్వారా విశేష కృషి చేసిన సాహిత్యరత్నం అన్నాభావు సాఠె ఆశయాలను కొనసాగించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం గాదిగూడ మండలం రూపాపూర్‌లో నిర్వహించిన అన్నాభావు సాఠె జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అన్నాభావు సాఠె చూపిన మార్గంలో పయనిస్తూ అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని దళితుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. భూహక్కులు కల్పించడం సాధ్యం కాని పరిస్థితుల్లో గతంలో ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల ఆధారంగా రుణాలు అందేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రూపాపూర్ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

నూతన పంచాయతీ భవనం ప్రారంభం

గాదిగూడ మండలం మెడిగూడ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమాల్లో అన్నాభావు సాఠె రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగ్ మోరే,ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు ఉద్దవ్, దత్తరాజ్, మహారాష్ట్రకు చెందిన వక్తలు సంబాజీ, సర్పంచ్ కేశవ్, ఉపసర్పంచ్ రాంకిషన్, మాజీ వైస్ ఎంపీపీ యోగేష్,కొడప ఆనంద్ రావ్ సర్పంచ్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ కాంబ్లె, పండరి గాయక్వాడ్, గోవింద్ రాజ్ పేటే, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఘనంగా అన్నదానం

**- మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఘనంగా అన్నదానం:**

**- ఎల్లమ్మబండ ఖాజానగర్‌లో కార్యక్రమం ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఖాజానగర్‌లో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, సోదరభావం, మానవత్వం, కరుణ, శాంతి వంటి విలువలు సమాజానికి ఆదర్శమన్నారు. సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన ప్రవక్త బోధనల నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని కోరారు.



రంజాన్, బక్రీద్ అనంతరం ముస్లింలు ఘనంగా జరుపుకునే పర్వదినాల్లో మిలాద్ ఉన్ నబీ ముఖ్యమైనదని గాంధీ పేర్కొన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని రబీ-ఉల్ అవ్వల్ మాసం 12వ రోజున ప్రవక్త మహ్మద్‌ను స్మరించుకుంటూ ఈ వేడుకలను నిర్వహిస్తారని తెలిపారు. ఆయన బోధించిన మానవత్వం, సోదరభావం, శాంతి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, గుడిసెల జాబితాపై సమీక్షా సమావేశం

మహబూబ్ నగర్, ఆగస్టు 26: ఇందిరమ్మ ఇండ్ల మంజూరికి గుడిసెల జాబితా నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేసి వెంటనే సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లతో, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, గుడిసెల జాబితా సమర్పణపై మహబూబ్ నగర్ జిల్లా ప్రాతిపదికన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ మండలాల నుండి అందిన స్థితిగతుల నివేదికలను వివరంగా పరిశీలించినట్లు తెలిపారు. ఇప్పటివరకు నివేదికలు గుడిసెల జాబితాను సమర్పించని మండలాల అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమాచారాన్ని ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తక్షణమే జిల్లా కార్యాలయానికి నివేదించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖాపరమైన తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా గృహ నిర్మాణ శాఖ పి.డి.,ఉపేందర్ రెడ్డి, డి.ఈ.లు, ఏ.ఈ.లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

తలకొండపల్లి, ఆగస్టు 26, ( విజన్ ఆంధ్ర): తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో మిలాద్–ఉన్–నబీ వేడుకలను ముస్లిం యువకులు, జామి మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జామి మసీదు కమిటీ అధ్యక్షులు ఎం.డి. సయిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా ముస్లిం యువకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహబూబ్ సుభానీ దర్గాలో పూలు సమర్పించి ఫాతేహాలు నిర్వహించారు. తదుపరి జామి మసీదు కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ మహమ్మద్ ఇంతియాజ్ ఖాద్రి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్తను ప్రతి ముస్లిం గౌరవంగా స్మరించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అజీజ్, ఆరిఫ్, రషీద్, సుభాన్, నయూం, ఖాజా మైనుద్దీన్, గౌస్, ఖదీర్, యూసుఫ్, రఫీక్, జాఫర్, ఖవిజానీ, రహీం, సైదులు, అఖిల్, అక్బర్, అలీమ్, జానీ, నఫీర్, చోటు, భయ్యా ఖురేషీ, రహీం ఖురేషీ, హైమద్, అబ్దుల్ ఖయ్యూం, అసిఫ్, ఇమ్రాన్, సోహన్, సోహెల్, ఆఫ్తాబ్, భారీ తదితరులు పాల్గొన్నారు.

## నార్నూర్‌లో తుడుం దెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక

నార్నూర్,ఆగస్టు 26(విజన్ ఆంధ్ర):ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, తుడుం దెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నార్నూర్ మండల కమిటీలను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ప్రకటించారు.తుడుం దెబ్బ నార్నూర్ మండల కమిటీ: గౌరవ అధ్యక్షుడిగా మడవి మాన్కు, అధ్యక్షుడిగా ఆడ శ్రీరామ్, ప్రధాన కార్యదర్శిగా మడవి సాగర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మెస్రం మోతిరం, ఉపాధ్యక్షులుగా సుర్పం నాగోరావు, పెందుర్ సుంగు, కార్యదర్శులుగా తొడసం సోంజీ, ఆత్రం లక్ష్మణ్, సాంస్కృతిక కార్యదర్శిగా పూసం ఆనంద్, కోశాధికారిగా ఆత్రం రమేష్, సలహాదారులుగా కుర్సెంగా నగేష్, కుంరం ధన్‌రాజ్ ఎన్నికయ్యారు.ఆదివాసీ విద్యార్థి సంఘం నార్నూర్ మండల కమిటీ: గౌరవ అధ్యక్షుడిగా పెందుర్ కృష్ణ, అధ్యక్షుడిగా రాయి సిడం హరీష్, ప్రధాన కార్యదర్శిగా కొట్నాక్ శ్రీరామ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఊర్వేత కృష్ణ, ఉపాధ్యక్షుడిగా కనక తుల్సిరామ్, కోశాధికారిగా మరప సందీప్, సలహాదారుగా మెస్రం కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నార్నూర్ జేఏసీ చైర్మన్ మెస్రం రూప్‌దేవ్ పటేల్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పూర్క బాపూరావు, జిల్లా అధ్యక్షుడు పెందుర్ దాదిరావు, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందుర్ సంతోష్, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్క చిత్రు, విద్యార్థి సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కనక గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందుర్ దీపక్, లక్ష్మీపేట్ సర్పంచ్ సలం శ్యాంరావు, సర్పంచ్ ఆదివాసీ ఫోరం ఎం.పీ. మాడవి పైకు, ఎంపల్లి సర్పంచ్ పెందుర్ లక్ష్మణ్, సుంగాపూర్ సర్పంచ్, కుంరం ధర్ము, చొర్గం సర్పంచ్, మెస్రం చందు, జాండా ఆదివాసీ తదితరులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీల హక్కులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు

# 22ఏ రద్దు చేయకపోతే సచివాలయం ముట్టడిస్తాం

**- 22ఏ రద్దు చేయకపోతే సచివాలయం ముట్టడిస్తాం: హరీష్ రావు**

**- 22ఏ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ, అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం,**

**- 22ఏ రద్దు చేయకపోతే ఉరివేసుకునేందుకైనా సిద్ధం మాధవరం కృష్ణారావు**

**- 70 వేల మెజార్టీతో గెలిపించిన ప్రజల కోసం చివరి వరకు పోరాడతా మాధవరం కృష్ణారావు**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్ పల్లి నియోజకవర్గం వసంత నగర్ డివిజన్ ఎన్.ఆర్.ఎస్.ఏ కాలనీ కమ్యూనిటీ హాల్ లో22ఏ భూముల సమస్యపై కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లోక్ సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ, మల్కాజ్గిరి బిఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పాలన ప్రజల కోసం జరిగితే, కాంగ్రెస్, రేవంత్ రెడ్డి పాలన భూముల చుట్టూ తిరుగుతుందని ఆరోపించారు. రాత్రికి రాత్రే కోట్ల ఎకరాల భూములు 22 ఏ నుంచి తొలగించడానికి దరఖాస్తులు పెట్టుకోమని అంటున్నారని దరఖాస్తులు చేసుకున్న తర్వాత వాళ్ళ ఫోన్ నెంబర్ తీసుకొని బేరాలు చేయడానికి చూస్తున్నారని, 30% కమిషన్ మీద 22ఏ నుంచి భూములను తొలగించేందుకు బేరాలు చేస్తున్నారని అన్నారు. మర్డర్ చేసి సారీ చెబితే అయిపోతుందా అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు 22 ఏ, హైడ్రా పేరుతో గుండెల మీద చెయ్యి వేసుకుని భయంతో నిద్రపోతున్నారని రాష్ట్రంలో ఉన్న భూములు అన్ని అమ్ముకుంటే బొంద పెట్టటానికి కూడా భూములు మిగలవని హరీష్ రావు అన్నారు. విద్యాసంస్థలు హాస్పటలకు స్కూళ్లకు యూనివర్సిటీలకు భూములు ఇవ్వాల్సిన రేవంత్ రెడ్డి విద్యాసంస్థల భూములను నమ్ముకుంటున్నారని ఆరోపించారు ప్రజలకు భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల భూములు ఆన్ సైడ్ భూములను లాక్కొని వ్యాపారవేత్తలకు అప్పగిస్తున్నారని తన తమ్ముడికి వందలకోట్ల భూములను కట్టబెట్టారని ఆరోపించారు. 22ఏ పేరుతో ఆందోళన చేస్తున్న వారిని కించపరుస్తున్నారని కబ్జాదారులు ధర్నా చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారని అన్నారు. సర్వే నెంబర్ 145, 163లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారు ఏడుపదులు వయసు కలిగిన వయోవృద్ధులు కబ్జా దారుల, ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారి భూములు లాక్కోవడానికి చూస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ హయాంలో గజం భూమి అమ్మలేదు, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష కోట్ల విలువ చేసే భూములు అమ్ముకున్నారని హరీష్ రావు ఆరోపించారు. విదేశాల్లో ఉన్నవారు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసి ఇక్కడ పెట్టుబడులు పెట్టకుండా విదేశాల్లోనూ షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని అన్నారు. వచ్చే నెల 7వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని 22ఏ పై అసెంబ్లీని స్తంభింప చేస్తామని అన్నారు గత ఏడాది పొంగిలేటి ప్రతిపక్షం పై బాంబులు వేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలపై 22ఏ పేరుతో బాంబు వేసారని హరీష్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి భూములు అమ్ముకోవడం తప్ప ఏం చేస్తలేదు, హెచ్ సియు భూములు, పాలిటెకినీకె ను ప్రైవేట్ పరం చేసే కాలేజీ భూములను అమ్ముకునేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే 22ఏ రద్దు చేయకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని, సచివాలయం ముట్టడిస్తామని హరీష్ రావు హెచ్చరించారు.

అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంపై కాంగ్రెస్ ప్రభుత్వం పగబట్టింది, తనపై కోపం ఉంటే చంపేయండి చావటానికి సిద్ధంగా ఉన్నానని మాధవరం కృష్ణారావు అన్నారు. 22ఏ రద్దు చేయకపోతే ఉరివేసుకొని చావటానికి తన సిద్ధంగా ఉన్నానని మాధవరం కృష్ణారావు అన్నారు. 70 వేల మెజార్టీతో గెలిపించిన నా ప్రజల కోసం చావటానికి సిద్ధమని భావోద్వేగాన్ని గురయ్యారు. తనపై కోపంతో ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని, పోలీసుల సైతం

తనను పట్టించుకోవటం లేదని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి సిఎంసి, ఎంఎంసి, జిహెచ్ఎంసి లో చేర్చారని ఆరోపించారు. అనంతరం జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆస్తులను, హక్కులను కాపాడటమే ప్రధాన బాధ్యత అని, ధర్మంగా, నిజాయితీగా భూములు కొనుక్కున్న మధ్యతరగతి వర్గాలు, సామాన్య పౌరుల ఆస్తులను "22ఖా" నిషేధిత జాబితా కింద చేర్చడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు.

వసంత నగర్, భగత్ సింగ్ నగర్, సర్దార్ పటేల్ నగర్, సిబిసిఐడి కాలనీ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీలలో దశాబ్దాల క్రితం అన్ని చట్టబద్ధమైన పద్ధతులను పాటించి, కష్టపడి సంపాదించిన డబ్బులతో ఇళ్ల స్థలాలు కొనుక్కున్న సుమారు 2,000 పైగా కుటుంబాలు, బాధితులు ఉన్నారని తెలిపారు.

కాలనీలో దేశ రక్షణ, కమ్యూనికేషన్ వ్యవస్థల కోసం శ్రమించిన ఉద్యోగులు కొనుక్కున్న ప్లాట్లను కూడా 40 ఏళ్ల తర్వాత ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. జూన్ 17వ తేదీన ముఖ్యమంత్రి గారికి, రెవెన్యూ మంత్రి గారికి, రెవెన్యూ ప్రధాన కార్యదర్శికి, సి సి ఎల్ ఏ, కి 1958 నుండి జరిగిన లిటిగేషన్ వివరాలు, చట్టబద్ధమైన ఉత్తర్వులు, అన్ని రకాల నోట్లను సవివరంగా లేఖ ద్వారా పంపినట్లు తెలిపారు. పత్రికలు మీడియా వారు కూడా ఈ విషయాలన్నింటినీ లోతుగా పరిశీలించి పరిశోధన చేసి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నిజాయితీపరుల ఆస్తులను వెంటనే "22 ఏ" నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, రవీందర్ రెడ్డి, బాబురావు, సబిహా బేగం, ముద్దం నరసింహ యాదవ్, మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు , మాజీ మంత్రివర్యులు హరీశ్‌రావు గారు , లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు.

ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో నివసిస్తున్న ప్రజల ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. భూసమస్యపై ప్రజల తరఫున ఉధృతమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూదందాకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ.. ప్రజల భూముల విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రజలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే ప్రజల కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తాను ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు, పార్కులు, రహదారులు, ప్రజా రవాణా వంటి అనేక సదుపాయాలు కల్పించామని నాయకులు పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా ఉన్న భూములను నమ్ముకోవడంపైనే దృష్టి సారిస్తోందని విమర్శించారు.

22ఏ భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే రానున్న రోజుల్లో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే 22ఏ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, మీరూ మాధవరం కృష్ణారావు గారు ,లోక్ సత్తా అదినేత జయ ప్రకాష్ నారాయణ్,రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు గారు, సబేహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబు రావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగా రావు మరియు శేర్లింగంపల్లి నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండిలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

**- కడ్తాల్ మాజీ జడ్పీటీసీ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్**



కడ్తాల్ ఆగస్ట 26 (విజన్ ఆంధ్ర): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో బుధవారం గిరిజనుల సంప్రదాయ తీజ్ మొలకల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గిరిజన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు, యువత సంప్రదాయ దుస్తులు, ప్రత్యేక వేషధారణలో హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తీజ్ మొలకలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు, యువత సంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో మైసిగండి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు. తీజ్ పండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలు సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత సంప్రదాయ వేషధారణలో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జడ్పీటీసీ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తీజ్ పండుగ విశిష్టతను వివరించి, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేలా పండుగలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. వేడుకల్లో గ్రామ పెద్దలు, గిరిజన నాయకులు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెంకటేశ్ హత్య ఘటనను రాజకీయం చేయొద్దు... బీఆర్ఎస్ నాయకులు..

బోధన్, ఆగష్టు 26 (విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలోని తగిలేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్ హత్య ఘటనను వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు డీసీసీబీ మాజీ అధ్యక్షుడు పోచారం భాస్కర్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలని బుధవారం బోధన్ ఏసిపి శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... హత్య ఘటనతో ఎలాంటి సంబంధం లేకపోయినా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పై భాస్కర్ రెడ్డి అనవసర విమర్శలు చేస్తూ, దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదన్నారు. హత్యకు పాల్పడిన వ్యక్తి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అనుచరుడేనని ఆరోపించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ? ప్రజలను రెచ్చగొడుతున్న భాస్కర్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని వినతిలో కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు జుబేర్, అంజిరెడ్డి, ధర్మతేజ, తెల్ల రవికుమార్ తదితరులు ఉన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ హెచ్చరిక**



గజ్వేల్, 26 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. బుధవారం రోజున గజ్వేల్ పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి గజ్వేల్ పట్టణానికి వచ్చే రైతులు, వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సురక్షితంగా వాహనాలను నడపాలన్నారు. ఆటో డ్రైవర్లు అలాగే ఇతర వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలకే కాకుండా, రోడ్డుపై వెళ్లే ఎదుటివారి ప్రాణాలకు కూడా తీవ్ర హాని జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించి పోలీసులకు సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఎస్ఐ జగదీష్, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మరుగుతున్న మహాసముద్రం - ఎల్ నినోతో పొంచి ఉన్న పెను ముప్పు!

**- పసిఫిక్ ఉపరితల ఉష్ణోగ్రత సాధారణం కంటే 3.6 డిగ్రీలు అదనం..**

**- 1877 రికార్డు బ్రేక్...**

**- భారత్ లో కరువు మేఘాలు - ఆశలన్నీ ఎంజెఓ పైనే...**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 26:

మహాసముద్రం ఉడుకుతోంది.. వాతావరణం గతితప్పుతోంది.. ప్రపంచాన్ని శాసించే పసిఫిక్ మహాసముద్రంలో నిప్పులు రగులుతున్నాయి. ఎన్నడూ లేనివిధంగా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ సగటు కంటే 3.6 డిగ్రీలు అదనంగా నమోదవుతూ సరికొత్త విపత్తుకు ప్రమాదపు బాటలు వేస్తున్నాయి.

1877లో అత్యధికంగా నమోదైన 2.75 డిగ్రీల రికార్డును సైతం తుడిచిపెట్టేస్తున్న ఈ తీవ్ర ఎల్ నినో పరిణామాలు దేశ వ్యవసాయ రంగానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. రుతుపవనాలు ముఖం చాటేసి, భయానక కరువు పరిస్థితులు దాపురిస్తాయన్న ఆందోళనలు ప్రస్ఫుటిస్తున్నాయి. ఈ విపత్తు నుంచి గట్టెక్కాలంటే ఇప్పుడు ఎంజేఓ పవనాల కరుణ మినహా మరో మార్గం లేదంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం మునుపెన్నడూ లేని స్థాయిలో విశ్వరూపం దాల్చనుంది. పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడాన్ని ఎల్ నినో అంటారు. తాజా అంచనాల ప్రకారం ఈ ఏడాది ఉష్ణోగ్రతల తీవ్రత సాధారణ స్థాయి కంటే ఏకంగా 3.6 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర ఎక్కువగా నమోదు కానుంది. గత 150 ఏళ్ల ఎల్ నినో చరిత్రలో ఇది అత్యంత ప్రమాదకరమైన రికార్డుగా అధికారులు హెచ్చరిస్తున్నారు. విశ్లేషించిన నమూనాల్లో ఏకంగా 80 శాతం పైగా వెదర్ మోడల్స్ ఈ భారీ ఉష్ణోగ్రత పెరుగుదలను ధ్రువీకరిస్తుండటం ఆందోళన కలిగించే అంశం.

1877 కరాళ నృత్యం కంటే మహా తీవ్రం:

వాతావరణ చరిత్రను పరిశీలిస్తే 1877-78 కాలంలో వచ్చిన ఎల్ నినోను ప్రపంచంలోనే అత్యంత వినాశనకరమైన వాటిలో ఒకటిగా పరిగణిస్తారు. అప్పట్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరిగాయి. అయితే ఆనాటి ఉష్ణోగ్రతల కంటే ప్రస్తుత అంచనా 0.8 డిగ్రీల మేర ఎక్కువగా ఉండటం భయాందోళనల్ని కలిగిస్తోంది. ఇప్పటివరకు అత్యంత తీవ్రమైన ఎల్ నినోగా నమోదైన 2.75 డిగ్రీల మార్క్ ను కూడా ప్రస్తుతం దాటేస్తున్నాయి.

సాధారణంగా పసిఫిక్ మహాసముద్ర సాధారణ ఉష్ణోగ్రతలు 27-28 డిగ్రీలు ఉండగా 2026-27 అంచనా 31.6 డిగ్రీలుగా ఉంది. 1877 నాటి అత్యధిక రికార్డు 30.75 డిగ్రీలు కాగా ఈసారి 3.6 డిగ్రీల పెరుగుదల నమోదు కానుంది.

గతంలో ఎల్ నినో ప్రభావం:

2002లో ఎల్ నినో సమయంలో భారత్ లో వర్షపాతం సాధారణం కంటే 19 శాతం తక్కువగా నమోదైంది. 2009లో 22 శాతం తక్కువ కాగా 2015-16లో 14 శాతం తక్కువగా నమోదైంది. 2026-27లో అంచనా సాధారణం కంటే 25 శాతం తక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

అన్నదాతకు అశనిపాతం:

ఈ అసాధారణ ఎల్ నినో తీవ్రత భారత్ పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. భారతదేశ వ్యవసాయ రంగం, ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా నైరుతి రుతుపవనాలపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా ఎల్ నినో ఏర్పడిన ప్రతిసారీ దేశంలో రుతుపవనాలు తీవ్రంగా బలహీనపడతాయి. దీనివల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొని కరువు కాటకాలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోవడం, తీవ్రమైన తాగునీటి కొరత రావడం వంటివి దేశమంతటా విపత్కర పరిస్థితులకు దారి తీస్తాయి.

ఆశలన్నీ ఎంజెఓ పైనే:

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో దేశానికి ఏకైక ఆశాకిరణం మాడెన్ జూలియన్ ఆసిలేషన్ మాత్రమే. వాతావరణంలో భూమధ్యరేఖ వెంబడి పడమర నుంచి తూర్పు వైపుగా కదిలే మేఘాలు, వర్షపాతం, వేగవంతమైన గాలుల సమూహాన్ని ఎంజెఓ అంటారు. ఈ ఎంజెఓ గనక హిందూ మహాసముద్రం మీదుగా సరైన సమయంలో అనుకూలంగా పయనిస్తే అది మన రుతుపవనాలను బలోపేతం చేసి మెరుగైన వర్షాలను తీసుకువస్తుంది. ఒకవేళ ఎంజెఓ సానుకూలంగా మారకపోతే ఎల్ నినో సృష్టించే విధ్వంసం వర్ణనాతీతంగా ఉంటుందని వాతావరణ శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం ఎంజెఓ కదలికల్ని వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది...